# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 220 | బుధవారం 06-08 -2025 | పేజీలు : 12 | వెల-3




## చేనేతకు చేయూత

**హ్యాండ్లూమ్ వస్త్రాలపై ప్రభుత్వమే జీఎస్టీ భరించాలని నిర్ణయం**

**మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు**

**రేపటి నుంచి అమలుకు సీఎం ఆదేశం**

2లో

చేనేత రంగానికి ఊతమిచ్చేలా.. నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం పలు కీలక నిర?యాలు తీసుకుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీని తానే భరించాలని నిశ్చయించింది. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో చేనేత శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇటీవల జమ్మలమడుగులో తాను పర్యటించినప్పుడు ఓ చేనేత కుటుంబసభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను ఆయన ఈ సందరరేగా ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్ల వరకు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల దాకా ఉచితంగా విద్యుత్ అందించాలని సమీక్షలో నిర?యించారు. సంబంధిత ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించాలనీ నిర?యించారు.



## శభాష్.. మేజర్ కవిత!

**సిక్కోలు యువతికి అరుదైన గౌరవం**

**బ్రహ్మపుత్రలో 1040 కి.మీ. ర్యాఫ్టింగ్ ప్రయాణం**

**అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

2లో




## రాజమండ్రి జైలులో వైసీపీ రాజ్యాంగం

**మిథున్‌రెడ్డికి ఒక్క రోజే 2 ములాఖత్‌లు..**

**తొలుత పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ తలశిల**

**తర్వాత జక్కంపూడి రాజా, లాయర్ హుస్సేన్..**

**కోరిందే తడవుగా సౌకర్యాలు**

**వైసీపీ ఎంపీకి జైలు అధికారుల రాచమర్యాదలు**

**నాడు చంద్రబాబుతో ములాఖత్‌లకు ముప్పుతిప్పలు**

**టీడీపీ నేతలను సమీపానికే రానివ్వని అధికారులు**

**ఇప్పుడు జైలు పరిసరాల్లో గుంపులుగా వైసీపీ కార్యకర్తలు**

2లో

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు లోపల, వెలుపల వైసీపీ రాజ్యాంగం నడుస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాడు చంద్రబాబు జైలులో ఉన్న సమయంలో




# ప్రైవేటు ఆస్పత్రుల్లో నిలువు దోపిడీ

## జబ్బు లేకున్నా.. డబ్బు గుంజుతున్నారు..!




**వైద్య పరీక్షలకే వేలు..**

**అడ్మిట్ అయితే లక్షలే..**

**వీలైనంత దండుకోవడం.. ఆపై చేతులు ఎత్తేయడం..**

**పర్యవేక్షణ మరచిన వైద్యఆరోగ్య శాఖ**

గుండె బరువుగా ఉందని కదిరి ప్రాంతానికి చెందిన ఒక మహిళను నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. టూడీ ఎకో, సీటీ స్కానింగ్, రక్తపరీక్షలని రూ.50వేలుపైగా ఖర్చు పెట్టించారు. యాంజియోగ్రామ్, స్టంట్ పేర్లతో రూ.లక్ష దండుకున్నారు. అయినా బాధిత మహిళకు బాధ తప్పలేదు. ఇదేంటని అడగడంతో టీబీ వ్యాధి అంటూ సర్వజన ఆస్పత్రికి రెఫర్ చేసి, చేతులు దులుపుకున్నారు. ఉరవకొండ ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తికి ఆయాసం ఉందంటూ నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో అడ్మిట్ చేయించారు. ఊపిరితిత్తులు, ఈఎనటీ పరీక్షలు చేయించడానికి రూ.40వేలు వసూలు చేశారు. పరీక్షల్లో

-మిగతా 2లో

## ఏపీ బలంగా పుంజుకుంటోంది



**జూలైలో రికార్డు స్థాయిలో**

**రూ.3,803 కోట్ల జీఎస్టీ వసూళ్లు**

**గత ఏడాదితో పోలిస్తే 14 శాతం వృద్ధి నమోదు అని లోకేశ్ వెల్లడి**

**దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు అని వివరణ**

2లో



2లో

## ఢిల్లీలో రేవంత్ ధర్నా ఓ డ్రామా

**బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ముందుగా.. విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించండి**

**హామీలు నెరవేర్చకుంటే అనర్హత వేటేయాలి**

**కాళేశ్వరం నివేదికను బయట పెట్టాలి: కేటీఆర్**



## యథా కార్పొరేటర్లు! తథా అధికారులు!!

**జీవీఎంసీ కౌన్సిల్‌లో చేసిన తీర్మానాలకు దిక్కేది??**

**అమలు కాకపోయినా పట్టించుకోని ప్రజా ప్రతినిధులు**

**దాంతో అధికారుల్లో నిర్లక్ష్యం**

**నగర పాలక సంస్థ ఆదాయానికి గండి**

**పడుతున్నా చోద్యం చూస్తున్న**

**వైనం వాటికి విలువ లేనప్పుడు రూ.లక్షలు ఖర్చుపెట్టి సమావేశాలు ఎందుకు?**

2లో

పాత జైలురోడ్డులో అనధికారికంగా నడుస్తున్న నైట్ ఫుడ్‌కోర్టును తొలగించాలంటూ ఈ ఏడాది జనవరి నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఇప్పటికీ అక్కడ ఫుడ్‌కోర్ట్ కొనసాగుతోంది. వన్‌టౌన్‌లోని హెూల్‌సేల్ ఫ్రూట్ మార్కెట్‌తోపాటు జ్ఞానాపురంలోని హెూల్ సేల్ కూరగాయల మార్కెట్‌లో దుకాణాల అద్దెలు అతిస్వల్పంగా ఉన్నందున వాటిని ప్రస్తుత మార్కెట్ అద్దెలకు అనుగుణంగా పెంచాలని దాదాపు రెండేళ్ల కిందట కౌన్సిల్‌లో తీర్మానం చేశారు. ఇప్పటికీ వాటి అద్దెల జోలికి వెళ్లలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు గడువు ముగిసినందున జీవీఎంసీ పరిధిలో ఇకపై స్మార్ట్ సిటీ కార్యకలాపాలను పొడిగించడానికి వీల్లేదని ఈ ఏడాది జూన్ ఆరున జరిగిన కౌన్సిల్ సమావేశంలో మేయర్ స్వయంగా తీర్మానం చేశారు. కానీ నగరంలో చేపట్టబోయే వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ల పనులు స్మార్ట్‌సిటీ ఆధ్వర్యంలో ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు.

## కూటమి పాలనలో అవినీతి పేట్రేగింది జగన్

**చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై జగన్ ఫైర్**



## మూడేళ్లలో అమరావతి

ఎవరెన్ని కుట్రలు చేసినా పూర్తి చేస్తాం

పనులు శరవేగంగా సాగుతున్నాయ్

అనుమానం ఉంటే క్షేత్రస్థాయికి రండి

వచ్చే మార్చి కి అధికారులు, ఉద్యోగుల క్వార్టర్లు రోడ్లు, డ్రైనేజీలు పూర్తికావొచ్చాయి: నారాయణ

2లో



'అమరావతిలో పనులు జరగడం లేదని కొంతమంది ఆరోపిస్తున్నారు. రాజధాని నిర్మాణానికి అడ్డంకులు

# ప్రైవేటు ఆస్పత్రుల్లో నిలువు దోపిడీ

సమస్య లేదని తేలింది. గ్యాస్ట్రిక్‌తో ఆయాసం వస్తుందని ఎండోస్కోపీ తదితర పరీక్షలు చేయించి రూ.30వేల వరకు దండుకున్నారు. చివరికి మందులు రాసిచ్చి ఇంటికి పంపారు.

అనంతపురం రూరల్ మండలానికి చెందిన ఒక యువకుడు ఉన్నఫలంగా కళ్లు తిరిగి పడిపోయాడు. నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. ఎమ్మారై, రక్తపరీక్షలు చేశారు. నరాలు బాగున్నాయనీ, మెదడులో రక్తం గూడుకట్టిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని చెప్పారు. ఆపరేషన చేయాలంటే రూ.2 లక్షలకుపైగా అవుతుందని అడ్మిట్ కావాలని చెప్పడంతో ఆ యువకుడు, కుటుంబ సభ్యులు వెళ్లిపోయారు. అప్పటికే రూ.75వేలు వారి నుంచి వసూలు చేశారు. నిత్యం ప్రైవేటు ఆస్పత్రుల్లో వందల సంఖ్యలో ఇలాంటివి జరుగుతున్నాయి. ఆస్పత్రికి వచ్చేవారి భౌతిక ఛాయలు, సిఫార్సులు, ఎంత పెట్టుగోలరన్న అంచనాకు వచ్చిన తరువాతే ట్రీట్‌మెంట్ మొదలు పెడుతున్నారు. బాధితుల నుంచి సాధ్యమైనంత వసూలు చేయడమే లక్ష్యం. అద ృష్టం బాగుండి బయటపడితే రూ.వేలల్లో సరిపోతుంది. ఏదైనా జరిగితే రూ.లక్షల్లో చెల్లించాల్సి వస్తోందని బాధిత రోగులు వాపోతున్నారు. జీవన శైలిలో వస్తున్న మార్పుల నేపథ్యంలో పలురకాల జబ్బులు.. ప్రజలను వెంటాడుతున్నాయి. ఇదే అదునుగా ప్రైవేటు ఆస్పత్రుల పేరుతో వ్యాపారం మొదలైంది. పట్టణాలు, పల్లెలు అన్న తేడాలేకుండా పుట్టగొడుగొల్లా ప్రైవేటు ఆస్పత్రులు వెలుస్తున్నాయి. వీధికో ల్యాబ్, ఊరికో ఆస్పత్రి పుట్టుకొస్తున్నాయి. నియోజకవర్గ, జిల్లాకేంద్రంలో పదుల సంఖ్యలో డయాగ్నొస్టిక్ కేంద్రాలు, ల్యాబ్‌లు, ఆస్పత్రులు నెలకొల్పుతున్నారు. సూపర్ స్పెషాలిటీ పేరుతో అన్నిరకాల వ్యాధులకు వైద్యం చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నాయి. ఓపీకి వచ్చిన వారిని అడ్మిషన చేసుకుని వారి నుంచి వీలైనంతగా దండుకుంటున్నాయి. పరిస్థితి విషమిస్తే చేతులెత్తుస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని పర్యవేక్షించాల్సిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి.

**పర్యవేక్షణ గాలికి...** జిల్లాలో 230కిపైగా ప్రైవేటు ఆస్పత్రులు, వందకుపైగా ల్యాబ్‌లు, 150కిపైగా స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. ఇవి గుర్తింపు పొందినవి మాత్రమే. అనధికారికంగా ఎన్నో ఉన్నాయని అధికార వర్గాలే సెలవిస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ నిద్రమత్తులో ఉండటంతో ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహిస్తున్నారు. దొరికినంత దోచుకోవడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధిత రోగులు, వారి కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు.

**బాధ్యత ఎవరిది?** ఐదు నెలల గర్భిణీ రాధిక ఆస్పత్రికి వెళ్తే.. ప్రాణాలు తీశారు. కూలికెళ్తేగానీ పూట గడవని ఆ కుటుంబం రోడ్డున పడింది. ఇది ఒక రాధికనే కాదు.. జిల్లాలో తరచూ జరుగుతున్న ఘటనలు. ప్రాణాలను నిలబెట్టుకోవాలని ఆస్పత్రికి తీసుకొస్తే... మ ృతదేహాలను ఇళ్లకు తీసుకెళ్లాల్సి వస్తోంది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని బాధిత కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులా, వైద్య ఆరోగ్యశాఖా అని నిలదీస్తున్నాయి.

**కఠిన చర్యలు తీసుకుంటాం** ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం. ఏ చిన్న ఘటన జరిగినా ఆయా కేంద్రాలను సీజ్ చేస్తున్నాం.

# చేనేతకు చేయూత

దీంతో ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని నెరవేర్చినట్లయింది. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని, తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు సీఎంకు వివరించారు. చేనేత కార్మికుల కోసం రూ.5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు. గురువారం (7వ తేదీన) జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర?యాలను అమలు చేయాలని ఆదేశించారు. కాగా.. రాష్ట్రానికి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి. 'వన్ డిస్ట్రిక్ట్.. వన్ ప్రొడక్ట్' విభాగంలోనూ మొదటి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను అధికారులు తొలుత సీఎంకు చూపించారు.

# శభాష్.. మేజర్ కవిత!

సిక్కోలు యువతికి అరుదైన గౌరవం దక్కింది. మెట్టూరు గ్రామానికి చెందిన వసుపల్లి కవిత బ్రహ్మపుత్ర నదిలో 1040 కిలోమీటర్ల ర్యాఫ్టింగ్ ప్రయాణం చేసి అరుదైన రికార్డు నెలకొల్పింది. ఇటీవల లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు తన పేరును నిలుపుకొన్నారు. బ్రహ్మపుత్ర నదిలో అన్ని కిలోమీటర్లు ర్యాఫ్టింగ్ యాత్రను పూర్తిచేసిన ఏకైక మహిళగా రికార్డు సొంతం చేసుకున్నారు. ఈ ప్రమాదకరమైన ప్రయాణంలో ర్యాఫ్ట్ నాలుగుసార్లు తిరగబడింది. ప్రవాహధాటికి చిక్కుకుపోయిన సందరాలూ ఉన్నాయి. అయినా టీమ్ వర్క్.. భగవంతుని ఆశీస్సుల వల్ల గమ్యాన్ని చేరుకున్నామని మేజర్ కవిత వెల్లడించారు. ఇంతటితో ఆగకుండా 'మౌంట్ గౌరిచెన్' పర్వతం అధిరోహించే యాత్రలో 5,900 మీటర్ల ఎత్తున అపస్మారక స్థితిలోకి వెళ్లిన సహపర్వతారోహకుడిని కాపాడి ఆమె అసాధారణ ధైర్యాన్ని చూపించింది. ఇందుకు గుర్తింపుగా 'సీఓఏఎస్ కామెండేషన్ అవార్డు' ఆమెకు లభించింది. ఈ నేపథ్యంలో ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మేజర్ కవిత కలుసుకున్నారు. కవిత సాహసయాత్రలు, ప్రత్యేకించి అడ్వెంచర్ స్పోర్ట్స్‌ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. 'మేజర్ కవిత జీవిత ప్రయాణం దేశ యువతకు ప్రేరణగా నిలుస్తుంది. యువతీ యువకులు అడ్వెంచర్ రంగాల్లో తమకు ఇష్టమైన మార్గాన్ని ఎంచుకుని ముందుకు సాగాలి' అని సీఎం అన్నారు.

# యథా కార్పొరేటర్లు! తథా అధికారులు!!

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో చేసిన తీర్మానాలు క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదనడానికి కేవలం ఇవి ఉదాహరణలు మాత్రమే. ఎంతో అట్టహాసంగా జరిపే కౌన్సిల్ సమావేశాల్లో పాలకవర్గం చేస్తున్న తీర్మానాలను అధికారులు సీరియస్‌గా తీసుకోవడం లేదు. దీంతో కౌన్సిల్‌లో చేస్తున్న తీర్మానాలు మొక్కుబడిగా మారిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీవీఎంసీ పరిధిలో రూ.50 లక్షలకు పైబడిన పనులు, ఉద్యోగుల సర్వీస్‌కు సంబంధించిన అంశాలు, నగర పాలక సంస్థకు చెందిన విలువైన ఆస్తుల విషయంలో ఎలాంటి నిర?యం తీసుకోవాలన్నా సరే కౌన్సిల్‌లో చర్చించిన తర్వాత మెజారిటీ సభ్యుల అభిప్రాయానికి అనుగుణంగా తీర్మానం చేయాల్సి ఉంటుంది. కౌన్సిల్‌లో జరిగే తీర్మానాలను అధికారులు రిజిస్టర్‌లో నమోదుచేసి ఒక్కో తీర్మానానికి ఒక్కో ఆర్డర్ నంబర్ కేటాయిస్తారు. కౌన్సిల్ సమావేశం జరిగిన తర్వాత ఆ సమావేశంలో తీసుకున్న నిర?యాలు, చేసిన తీర్మానాలను సంబంధిత అధికారులు అమలు చేయడం, తదుపరిచర్యలు తీసుకోవడంపై ద ృష్టిపెట్టాలి. తర్వాత జరిగే కౌన్సిల్ సమావేశం నాటికి గత సమావేశంలో తీసుకున్న నిర?యాలపై తీసుకున్న చర్యలను సభ్యులకు అందజేయాలి. కానీ పాలకవర్గం ఏర్పడి దాదాపు నాలుగున్నరేళ్లు కావొస్తోంది. కౌన్సిల్ సమావేశాల్లో అభివ ృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను మినహాయిస్తే పాలనాపరంగా తీసుకున్న నిర?యాలు, చేసిన తీర్మానాలు అమలు జరిగిన దాఖలాలు కనిపించడం లేదు. గతంలో చేసిన తీర్మానాల అమలు గురించి కార్పొరేటర్లు పట్టించుకోకపోవడంతో అధికారులు కూడా వాటిని సీరియస్‌గా తీసుకోవడం మానేశారు.

**సమావేశం కోసం రూ.లక్షలు ప్రజాధనం ఖర్చు** మూడు నెలలకు ఒకసారి కౌన్సిల్ తప్పనిసరిగా సమావేశం కావాల్సి ఉంటుంది. ఒకసారి కౌన్సిల్ సమావేశం జరిగితే 97 మంది కార్పొరేటర్లు, ఐదుగురు కో–ఆప్షన్ సభ్యులు, 14 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతోపాటు అధికారులు, కార్పొరేటర్ల అనుచరులు పాల్గొంటారు. అందరికీ ఉదయం టీ, స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం మళ్లీ టీ, స్నాక్స్ అందుబాటులో ఉంచుతున్నారు. అలాగే సభ్యులకు కౌన్సిల్ హాల్‌లో మంచినీరు, శానిటైజర్ వంటివి అందజేసేందుకు ప్రత్యేకంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. వీటన్నింటి కోసం ఒక్కో సమావేశానికి రూ.లక్షల్లో ఖర్చుపెడుతున్నారు. అంత ప్రజాధనం వెచ్చించి నగరవాసుల ప్రయోజనాల కోసం నిర?యాలు తీసుకునేందుకు సమావేశాలు ఏర్పాటుచేస్తున్నాసరే ప్రయోజనం ఉండడం లేదనే వాదనే వినిపిస్తోంది. ముఖ్యంగా జీవీఎంసీకి ఆదాయం వచ్చే మార్గాలను దెబ్బకొడుతున్న వారిపై చర్యలకు వెనుకాడుతున్నారు. అవినీతి అంశాలపై చర్యలకు సిద్ధపడినట్టు తీర్మానాలు చేసినా, వాటిని అమలు చేసేవిషయంలో మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కౌన్సిల్‌లో వన్‌టౌన్ హోల్‌సేల్ ఫ్రూట్‌మార్కెట్, జ్ఞానాపురంలోని హల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో దుకాణాల అద్దెల్లో పెద్దఎత్తున గోల్‌మాల్ జరుగుతోందని అప్పటి ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. దానిపై స్పందించిన అప్పటి మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆయా మార్కెట్లలో దుకాణాల అద్దెలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలుజారీచేశారు. ఏమైందో తెలియదుగానీ అన్ని పార్టీల కార్పొరేటర్లతో అఖిలపక్ష కమిటీని నియమించి అక్కడితో వదిలేశారు. ఇప్పటికీ దుకాణాల అద్దెలు మాత్రం పెంచలేదు. అలాగే పాతజైలురోడ్డులో అనధికారికంగా నడుస్తున్న ఫుడ్‌కోర్ట్‌ను తక్షణం తొలగించాలంటూ ఏడాది కిందట అప్పటి మేయర్ గొలగాని హరివెంకటకుమారి తీర్మానం చేశారు. ఇప్పటికీ ఫుడ్‌కోర్ట్ నిరాటంకంగా కొనసాగుతోంది. ఈ ఏడాది జూన్‌లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టుపై చర్చ జరిగినప్పుడు, ఆ ప్రాజెక్టు గడువు ముగిసినందున ఇకపై పొడిగించవద్దని అధికారులను మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. కానీ నగరంలో మూడుచోట్ల కొత్తగా నిర్మించబోయే వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను స్మార్ట్ సిటీ ఆధ్వరంలోనే చేపట్టేలా అధికారులు కసరత్తు ప్రారంభించడం విశేషం. ఇప్పటికైనా కొత్త మేయర్ పీలా శ్రీనివాసరావు కౌన్సిల్ తీర్మానాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం ద్వారా కౌన్సిల్ ఔన్నత్యాన్ని కాపాడాలని కార్పొరేటర్లు కోరుతున్నారు.

# ఏపీ బలంగా పుంజుకుంటోంది...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దీనికి నిదర్శనంగా జూలై నెలలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డు స ృష్టించాయని రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎన్నడూ లేనంతగా 2025 జూలై నెలలో రూ.3,803 కోట్లు వసూలైనట్లు లోకేశ్ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆయన వివరించారు. ఈ వ ృద్ధి రేటు దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికమని, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మూడో స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ మళ్లీ పుంజుకుంది, ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విజయవాడలో బుధవారం 'ఎంపవరింగ్ ఇండియాస్ గ్రీన్ ఫ్యూచర్' పేరుతో గ్రీన్ స్కిల్లింగ్ సదస్సును నిర్వహించనుంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ కార్యక్రమంగా దీన్ని అభివర?స్తున్నారు. ఈ సదస్సు ద్వారా సౌర, పవన విద్యుత్ తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో వేలాది మంది యువతకు నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ ఇవ్వనున్నారు. స్వనీతి ఇనిషియేటివ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివ ృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు 250 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

# ఢిల్లీలో రేవంత్ ధర్నా ఓ డ్రామా

ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పేరుతో చేసే ధర్నా ఓ డ్రామా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందు విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ రిజర్వేషన్లు కేంద్రం చేతిలో పనని చెబుతున్న రేవంత్.. ఆయన చేతిలోనే ఉన్న మిగిలిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇకనైనా ఢిల్లీలో డ్రామాలు, ఓట్ల కోసం డైలాగులు ఆపి.. బీసీలకు ఇచ్చిన మిగిలిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రాన్ని సాకుగా చూపి కాలయాపన చేస్తామంటే, స్థానిక ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కార్యాలయంలో ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలతో కేటీఆర్ భేటీ అయ్యారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు వినోద్ కుమార్, బాల్క సుమన్ ఉన్నారు. అనంతరం ఈసీఐ కార్యాలయం ఎదుట కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దేశ ప్రజల్లో ఈవీఎంలపై అనేక అనుమానాలు ఉన్నాయని, మళ్లీ బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలతోనే బ్యాలెట్ విధానానికి శ్రీకారం చుట్టాలని కోరారు. బిహార్‌లో లోపాలను అరికట్టకపోతే, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ ఇదే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఆ అభ్యర్థి సభ్యత్వం రద్దు చేయాలని, వారు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేయాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్టు కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గెలిచిన తర్వాత హామీలన్నీ గాలికి వదిలేసిందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అంతా ట్రాష్, గ్యాస్ అని కేటీఆర్ కొట్టిపారేశారు. 665 పేజీల నివేదికను 60 పేజీలకు కుదించడంతోనే కాంగ్రెస్ డ్రామా ప్రజలకు అర్థమైపోయిందన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. వెంటనే పూర్తి నివేదికను బహిర్గతం చేయాలని, అసెంబ్లీలో చర్చకు పెట్టి మైక్ కట్ చేయకుండా తమ వాదన వినిపించే అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ వాసులకు కేసీఆర్ అందించిన ఉచిత మంచినీటి పథకాన్ని ముట్టుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి మసేనని కేటీఆర్ ఎక్స్ వేదికగా కేటీఆర్ హెచ్చరించారు.

# రాజమండ్రి జైలులో వైసీపీ రాజ్యాంగం

ములాఖత్‌లకే ముప్పుతిప్పలు పెట్టారు. జైలు పరిసరాల్లోకి టీడీపీ నేతలను అనుమతించనేలేదు. మరిప్పుడో.. మద్యం స్కాంలో జైల్లో ఉన్న ఏ–4, వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి సెంట్రల్ జైలు అధికారులు రాచమర్యాదలు చేస్తున్నారు. అడిగింది లేదనకుండా.. కోరింది కాదనకుండా సెల్యూ ట్ చేసి మరీ సౌకర్యాలు కల్పిస్తున్నారు. రిమాండ్‌లో ఉన్న నిందితుడికి రోజుకు ఒకసారి ములాఖత్ అంటేనే కష్టం. కానీ మిథున్‌రెడ్డి 2 సార్లు తీసుకుంటున్నారు. అంతేకాదు.. సెంట్రల్ జైలు ప్రధాన గేటు ఎదుట వైసీపీ నాయకులు, శ్రేణులు గుంపులు గుంపులుగా గుమిగూడి.. హంగామా చేస్తు న్నా కనీస చర్యలు లేవు. మిథున్‌రెడ్డిని మంగళవారం ఆయన తండ్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ములాఖత్‌లో కలిశారు. ఆయన వెంట ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎమ్మెల్యే జక్కం పూడి రాజా ఉన్నారు. సాధారణంగా ములాఖత్‌కు ముగ్గురికే అనుమతి ఉంది. ప్రధాన గేటు గుండా పెద్దిరెడ్డి, తలశిల, రాజా కలిసి సెంట్రల్ జైలు ఆవరణ నుంచి జైలు గుమ్మం వరకూ వెళ్లారు. వారిని నల్లకోటు లేని న్యాయవాది హుస్సేన్ కూడా అనుసరించారు. ఆయన్ను పోలీసులు గానీ, సెంట్రల్ జైలు అధికారులు గానీ ఆపలేదు. తర్వాత పెద్దిరెడ్డి, తలశిల కలిసి ముందుగా మిథున్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. జక్కంపూడి రాజాను తీసుకువెళ్లలేదు. వారు వచ్చేసిన తర్వాత రాజా ప్రత్యేకంగా మిథున్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. ఆయనతో హుస్సేన్ కూడా వెళ్లారు. వారు వచ్చేవరకూ పెద్దిరెడ్డి, తలశిల జైలు ప్రధాన ద్వారం వద్దే నిలబడి ఉన్నారు. మిథున్‌రెడ్డికి రోజుకు ఒకే ములాఖత్‌కు అనుమతి ఉండగా.. జైలు అధికారులు రెండింటికి ఎలా అనుమతించారు? వాస్తవానికి ములాఖత్‌కు వెళ్లడానికి ముగ్గురికి అనుమతి ఉంది. కానీ ఎందుకో పెద్దిరెడ్డి తన వెంట తలశిలను మాత్రమే తీసుకెళ్లి.. జక్కంపూడి రాజాను బయటే ఉంచారు. అనంతరం పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడకుండా మౌనంగా ఉండిపోగా.. జక్కంపూడి రాజా, చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎంపీ వంగా గీత విలేకరులతో మాట్లాడారు. సెంట్రల్ జైలు వెలుపల ప్రధాన రోడ్డు మీద మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణు, విశ్వరూప్, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, పార్టీ నేతలు మార్గాని నాగేశ్వరరావు, మేడపాటి షర్మిలారెడ్డి తదితరులు ఉన్నారు.

# కూటమి పాలనలో అవినీతి పేట్రేగింది: జగన్

**లిక్కర్, ఇసుక, అమరావతి పనుల్లో భారీగా కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపణ ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం అధికార దుర్వినియోగంపై న్యాయవాదులు పోరాడాలని పిలుపు త్వరలో ప్రత్యేక మొబైల్ యాప్ తీసుకువస్తామన్న జగన్**

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వంలో అవినీతి విచ్చలవిడిగా పేట్రేగిపోయిందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యంగా మద్యం వ్యాపారం, అక్రమ ఇసుక తవ్వకాలు, అమరావతి భూముల వ్యవహారాల్లో అవినీతి తారస్థాయికి చేరిందని ఆయన మంగళవారం విమర్శించారు. ఉమ్మడి క ృషా?, గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ లీగల్ సెల్ న్యాయవాదుల సమావేశంలో జగన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు ప్రమాదకర స్థాయికి చేరాయని అన్నారు. హైదరాబాద్, బెంగళూరు నగరాలతో పోలిస్తే అమరావతి రాజధాని పనులను రెట్టింపు ధరకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను రూ. 2.49కి కొనుగోలు ఒప్పందాలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం రూ. 4.60కి కొనుగోలు చేస్తోందని విమర్శించారు.ప్రభుత్వం సూపర్–6, సూపర్–7 వంటి మోసపూరిత పథకాలతో ప్రజలను మోసం చేసినట్టే, న్యాయవాదులను కూడా వంచిస్తోందని జగన్ అన్నారు. ప్రతి గ్రామంలో బెల్టు షాపులు నడుస్తున్నాయని, పర్మిట్ రూమ్‌లను అక్రమంగా అమ్ముకుంటున్నారని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నారని ఆరోపించారు. చిన్న పరిశ్రమ పెట్టాలన్నా లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని, కొందరు పోలీసు అధికారులే జూదం క్లబ్‌లకు అండగా నిలుస్తున్నారని జగన్ విమర్శించారు.ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయం, ధర్మం కనుమరుగయ్యాయని, ప్రతిపక్షంలో ఉన్నారనే కారణంతో ఎలాంటి ఆధారాలు లేకుండానే వ్యక్తులను జైలుకు పంపుతున్నారని జగన్ అన్నారు. బెదిరింపులతో తప్పుడు సాక్ష్యాలు స ృష్టిస్తున్నారని, ఇది సిగ్గుచేటైన రాజకీయ సంస్కృతి అని అభివర?ంచారు. అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా న్యాయవాదులు ముందుండి పోరాడాలని, బాధితులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ఓ కొత్త మొబైల్ యాప్‌ను ప్రారంభించనున్నట్లు జగన్ ప్రకటించారు. ప్రజలు తమకు జరిగిన అన్యాయాలను ఆధారాలతో సహా ఈ యాప్‌లో నమోదు చేయవచ్చని, ఈ సమాచారాన్ని డిజిటల్ లైబ్రరీలో భద్రపరిచి అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ హయాంలో న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ. 100 కోట్లు కేటాయించామని, లా నేస్తం పథకం ద్వారా యువ న్యాయవాదులను ఆదుకున్నామని జగన్ గుర్తుచేశారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# మూడేళ్లలో అమరావతి

కల్పిస్తున్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం' అని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మంగళవారం రాజధాని నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. శాఖమూరు రిజర్వాయర్, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్‌తోపాటు అనంతవరం పార్కును మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అమరావతిలో పనులు జరగడం లేదని ఆరోపిస్తున్నవారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలన్నారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు క్లోజ్ చేయడంతోపాటు ఇతర ఆర్థిక అంశాలను కొలిక్కితెచ్చాం. పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేయించాం. ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులూ ప్రారంభమయ్యాయి. వచ్చే మార్చి నెలాఖరుకు అధికారులు, ఉద్యోగులకు సంబంధించిన 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. రోడ్లు, డ్రైనేజి పనులు దాదాపు పూర్తికావచ్చాయి. లేఅవుట్ రోడ్ల డిజైన్లను ఐఐటీ నిపుణులు ఈ నెలాఖరుకు ఫైనల్ చేస్తారు. రాజధానిలో వరద ముంపు నివారణ కోసం కాలువల డిజైన్లను నెదర్లాండ్స్ అధికారులతో చేయించాం. రాజధానిలో కొండవీటి వాగు 23.6 కిలోమీటర్లు, పాలవాగు 16.5 కిలోమీటర్లు, గ్రావిటీ కెనాల్‌ను 7.843 కిలోమీటర్లు తవ్వుతున్నాం. వీటితోపాటు శాఖమూరు, క ృషా?యపాలెం, నీరుకొండ రిజర్వాయర్లు నిర్మిస్తున్నాం. వర్షాల కారణంగా కాలువ పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. ఆయా పనులు 2027 అక్టోబరులోగా పూర్తి చేయాలనుకున్నా.. ఏడాది చివరకు పూర్తయ్యేలా ఉన్నాయి' అని మంత్రి నారాయణ చెప్పారు.



**900 మంది రైతుల కౌలు పెండింగ్** రాజధానిలో సుమారు 25 వేల మందికి ఈ ఏడాది కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా, నిన్నటి వరకూ రకరకాల కారణాలతో ఏడు వేల మందికి జమ కాలేదన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నిధులు కూడా అకౌంట్లలో జమ అయ్యాయని, ఇంకా 900 మందికి పెండింగ్ ఉన్నాయని మంత్రి చెప్పారు. కౌలు సొమ్ము జమకాని రైతులు వెబ్‌సైట్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ పర్యటనలో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి, సీఆర్డీఏ ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాలక ృషా?రెడ్డి, సీఈ ధనుంజయ్, ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సినీ కార్మికుల వేతనాలు పెంచాలి: మంత్రి కోమటిరెడ్డి సూచన

టాలీవుడ్ సినీ పరిశ్రమలో కార్మికులు, నిర్మాణ సంస్థల మధ్య కొద్దికాలంగా నలుగుతున్న వేతన వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ద ృష్టి సారించింది. ఈ సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనే బాధ్యతలను ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు అప్పగిస్తున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సినీ కార్మికుల వేతనాల పెంపు ఆవశ్యకతను నొక్కి చెప్పారు. "హైదరాబాద్ వంటి నగరంలో జీవించాలంటే కచ్చితంగా వేతనాలు పెంచాల్సిందే" అని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలో దిల్ రాజుకు ఉన్న అనుభవం, అందరితో ఉన్న సత్సంబంధాల ద ృష్ట్యా ఈ కీలక బాధ్యతను ఆయనకు అప్పగించినట్లు తెలిపారు. కార్మికులు, నిర్మాతల మధ్య సమన్వయం సాధించి, ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని దిల్ రాజుకు సూచించినట్లు వెల్లడించారు. సినిమా టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నప్పుడు, అందుకు ప్రతిఫలంగా నిర్మాతలు కూడా కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి హితవు పలికారు. తెలుగు చిత్ర పరిశ్రమ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని, అందువల్ల ఈ వివాదాన్ని త్వరగా ముగించడం అందరికీ శ్రేయస్కరమని అన్నారు. తన ఢిల్లీ పర్యటన ముగిసిన వెంటనే నేరుగా సినీ కార్మికులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటానని



మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ జోక్యంతో ఈ వివాదం త్వరలోనే ముగింపు పలుకుతుందని పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# జర్నలిస్ట్ లకు అక్రిడేషన్లు,ఇళ్ల స్థలాలు తక్షణమే ఇవ్వాలి



**నంద్యాల ఆగస్ట్ 05 . పల్లె వెలుగు :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు సోదరులందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులతో పాటు,ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వాలని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు.మంగళవారం నాడు నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఐరా లోని పాత్రికేయులందరూ జర్నలిస్ట్ ల కోర్కెల దినం(డిమాండ్స్ డే) సందర్భంగా మీడియా సమావేశాన్ని నిర్వహించారు.సందర్భంగా ఐరా రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన కూడా అర్హులైన పాత్రికేయులకు నేటికీ క్రొత్త అక్రిడేషన్ లు ఇవ్వలేదని,ప్రభుత్వం మూడు మాసాలకు ఒకసారి పొడిగిస్తూ వస్తుందని ఈసారి పొడిగించకుండా క్రొత్త అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని ఐరా రాష్ట్ర అధ్యక్షులు జయ ప్రకాశ్ నారాయణ ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఏళ్లుగా జర్నలిస్ట్ ల సమస్యల కోసం పని చేస్తుందని ఆశించామని అన్నారు.

అయితే ఆశించిన స్థాయిలో ఈ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు మరియు సంక్షేమం కోసం పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా క్రొత్త అక్రిడేషన్ లు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం వాయిదాల మీద వాయిదాలు వేస్తూ కాలయాపన చేస్తుందన్నారు.గత ప్రభుత్వం వల్ల ఎంతో మంది అర్హులైన పాత్రికేయులు అక్రిడేషన్ సౌకర్యం కోల్పోయారని,ఈ కూటమి ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడేషన్ లు వస్తాయని ఆశించారని అన్నారు.అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన,కొత్త అక్రిడేషన్ లు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదు అన్నారు.అదేవిధంగా అర్హత ఉండి కూడా చాలా మంది జర్నలిస్టులు అక్రిడేషన్ నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా హెల్త్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే అక్రిడేషన్ కావాల్సివస్తోందని అన్నారు.కనుక కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి,అక్రిడేషన్ లను రెన్యువల్ చేయకుండా కొత్త అక్రిడేషన్ లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే జర్నలిస్ట్ లకు యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని, యాంటీ అటాక్ కమిటీలు వెంటనే వేయాలని వారు కోరారు. అంతే కాకుండా రాష్ట్రంలోని పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయన్నారు.గతంలోని ప్రభుత్వాలు ఎన్నికల ముందు జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇస్తామని జీఓ లు విడుదల చేసిన, ఎన్నికల కోడ్ రావడంతో ఇళ్ల స్థలాల అంశం మరుగున పడిందన్నారు. ఈసారి అలా కాకుండా కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు,ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. అలాగే దీరకాలికంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు సమస్యలు 50 సంవత్సరాలు నిండిన ప్రతి పాత్రికేయునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ కూడా జర్నలిస్టులు అందరికీ అదే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు పిల్లలందరికీ ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక జీ.ఓ ను విడుదల చేయాలన్నారు.వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఉచిత ప్రమాద బీమా కల్పించాలన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అక్రిడేషన్ కమిటీలో అన్ని యూనియన్ల ప్రాధాన్యత కల్పించాలన్నారు.జర్నలిస్టులందరికీ ప్రభుత్వమే ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అన్ని పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి సమానత్వాన్ని పాటించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు 50 లక్షల విలువతో కూడిన హెల్త్ కార్డులను ఇవ్వాలన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిగా పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆర్ఎన్ఐ కలిగిన పతి పత్రికకు అక్రిడేషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువ బాబు,గౌరవ సలహాదారులు జయప్రకాష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు,జిల్లా అధ్యక్షులు లెజండ్ శ్రీను,జిల్లా ప్రధాన కార్యదర్శి రంగా రావు, సీనియర్ పాత్రికేయులు విజయానంద్ మరియు పవన్ లు పాల్గొన్నారు.

# నాటక ప్రక్రియ ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 5 :** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాంతిరాం నర్సింగ్ హెూమ్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు మంగళవారం నాటక ప్రక్రియ రూపంలో క్షేత్రస్థాయిలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లిపాలలో శిశువుకు మొదటి ఆరు నెలలలో అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయని అన్నారు. వాటిలో కొవ్వు కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు విటమిన్లు ఖనిజాలు నీరు ఉంటాయని అన్నారు. ఇది చాలా సులభంగా జీర?ం అవ్వడమే కాక సమర్థవంతంగా ఉపయోగపడుతుందని అన్నారు. తల్లిపాలలో పిల్లల రోగ నిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించే ప్రతిరోధకాలు ఉంటాయి రోగ నిరోధక శక్తికి ఉపయోగపడే తల్లిపాలు, ఉబ్బసం, మధుమేహం అలర్జీలనుండి రక్షణాత్మక పాత్రను పోషిస్తాయి. ఇది బాల్యంలోనే కౌమారక దశలో ఊబకాయ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలి. అలా పడితే బిడ్డకు సంపూర? ఆరోగ్యం తో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుంది. శిశువుకు ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారాన్ని అందిస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించాలి. తల్లిపాల ఉత్పత్తిని పెంచడానికి తరచుగా తల్లిపాలు పట్టడం తోపాటు ఒత్తిడిని కూడా తగ్గించుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం కూడా ముఖ్యం. బిడ్డకు వీలైనంత తరచుగా తల్లి పాలు పట్టడం వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఒక రొమ్మును పూర్తిగా ఖాళీ చేసిన తర్వాత మరో రొమ్ము ద్వారా బిడ్డకు పాలు పట్టించాలి. ప్రోటీన్లు విటమిన్లు మరియు ఖనిజాలు అధికంగా ఉండే ఆహారాన్ని తల్లి తరచూ తీసుకుంటూ ఉండాలి. పాలు పెరుగు మరియు గుడ్లు ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవడంతో పాటు నీరు కూడా బాగా ఎక్కువగా తాగుతూ ఉంటే ఎంతో ఆరోగ్యకరంగా ఉంటారని నర్సింగ్ హెూమ్ విద్యార్థినీలు అక్కడి మహిళలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, భావన రెడ్డి, సబిత తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై విస్ృత సమీక్షా.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .



**పల్లె వెలుగు నంద్యాల.** జనస్వామ్య సహకారం, మహిళల నాయకత్వం వంటి పలు అంశాలపై మంగళవారం ఢిల్లీలోని బ్రిటిష్ హై కమిషనర్ క్రిస్టినా స్కాట్ ఆధ్వర్యంలో విస ృత స్థాయి సమీక్షా సమావేశం జరిగినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. యు కె హౌస్ ఆఫ్ కామన్స్ డిప్యూటీ స్పీకర్ నుస్రత్ ఘనీని ఆహ్వానించామని, జనస్వామ్య సహకారం, మహిళల నాయకత్వం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించుకున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# గంజాయి మత్తు..బతుకు చిత్తు...

## గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో ఉన్నటువంటి గని గ్రామంలో హైస్కూల్ నందు గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం గురించి నంద్యాల నుంచి వచ్చిన స్పెషల్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ ఐ సి సి నాగార్జున రెడ్డి వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం జడలు విప్పుతోంది. విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న గంజాయి మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాప కింద నీరులా తన సామ్రాజ్యాన్ని విస్తరించింది. మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. టీబీ, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నారు. మత్తు పదార్థాలు సరదా కోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతిచిన్న వయసులోనే వ ృద్ధులుగా కనిపించేవారు కొందరుంటే, ఇంకొంత మంది జీవచ్ఛవాల్లా కాలం గడుపుతున్నారు. ముప్పై సంవత్సరాల క్రితం యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లడం అరుదుగా ఉండేది. కానీ నేడు మత్తుపదార్థాలు సేవించే వారిలో ఎక్కువగా 15-50 సంవత్సరాల్లోపు వారు ఉండటం విచారకరం. డ్రగ్స్‌కి అలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలను కోల్పోతుంటారు, సన్నిహితులకు దూరంగా గడుపుతారు, కోపంగా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారని అభిప్రాయం. డ్రగ్స్‌లో వివిధ రకాలు ఉంటాయి. ముక్కు ద్వారా పీల్చేవి, నోటితో తీసుకునేవి, ఇంజెక్షన్‌ల రూపంలో తీసుకునేవి, పొగపీల్చేవి.

**అప్పుడే ఎక్కువ అలవాటవుతూ..** మొదట్లో కొందరు మాత్రమే ఈ మత్తుకు అలవాటుపడి వ్యసనంగా మార్చుకొని అక్కడితో ఆగకుండా పక్కవారిని ఈ మత్తు పదార్థాలు అలవాటు పడేలా చేసి క్రమంగా వారిని బానిసలుగా చేస్తారు. ఇలా బానిసలైన వారే ఎక్కువగా డ్రగ్స్ సప్లయ్ చేస్తుంటారు. గంజాయికి అలవాటుపడిన యువకులు మిగతావారితో పోలిస్తే ప్రత్యేకంగా కనిపిస్తారు. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తుండాలి. ఏదైనా ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే యువకులు దీనివైపు మొగ్గు చూపుతారు. అలాంటివారి ప్రవర్తన ఇంట్లోనూ వేరే విధంగా ఉంటుంది. ఒంటరిగా ఉండడం, ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా లేవడం, నేరుగా కళ్లలోకి చూడకుండా పక్కలకు చూస్తూ మాట్లాడడం లాంటివి. గంజాయి తాగేవారి కళ్లు మిగతా వారికి భిన్నంగా, కాస్త ఎరుపు రంగులో ఉంటాయి. వీరు ఒంటరిగా ఉండటానికి ఎక్కువగా ఇష్టపడతారు. మాట్లాడేటప్పుడు కాస్త తడబడుతూ ఉంటారు. శుభ్రతపై మక్కువపోయి, మాసిన దుస్తులతో తిరుగుతుంటారు. కనీసం గడ్డం కూడా చేయించుకోరు.. ఎందుకని అడిగితే అదే ఫ్యాషన్ అంటూ సాకులు చెబుతుంటారు. గతంతో పోలిస్తే పాకెట్ మనీ ఎక్కువ కావాలంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తుంటారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఇలాంటి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. పిల్లల నడవడిక, వారి అలవాట్లు, స్నేహాలు, చదువు మొదలైన వాటిని దగ్గరుండి పర్యవేక్షించే బాధ్యత తల్లిదండ్రులదే. ఎందుకంటే మొదట కళాశాల, తర్వాత ఇంట్లో యువత ఎక్కువ గడిపేది. ప్రస్తుతం తల్లిదండ్రులు ఇద్దరూ జాబ్‌లు చేస్తుండటంతో పిల్లలతో గడిపే సమయం తగ్గిపోతుంది. అందువల్ల పిల్లలపై పర్యవేక్షణ కరువవుతుండటంతో వారు చెడు వ్యసనాల వైపు మొగ్గు చూపుతున్నారు. గంజాయి ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు (లంగ్ క్యాన్సర్)కు హేతువు. పైగా ఎక్కువ కాలం గంజాయి వ్యసనం ఉంటే పురుషులలో శు క్రకణాలు తగ్గే అవకాశం ఉండొచ్చు. ఒకవేళ గంజాయి పీల్చే అలవాటు ఉన్న స్త్రీలు గర్భవతులయితే, వారి శిశువులు అవయవ లోపాలతో పుట్టే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాలలో వచ్చే కిక్ కోసం ఇవి తీసుకుంటున్నామని వాదిస్తుంటారు కొందరు, కానీ వాటికంటే కిక్ నిచ్చే అంశాలు ఎన్నో ఉన్నాయి. ఒక విషయంపై శ్రద్ధ పెట్టి చేసే 'ధ్యానం' ఇచ్చే కిక్ ఎన్ని మాదక ద్రవ్యాలు తీసుకున్నా రాదు. అలాగే సాటి మనిషికి ఉపకారం చేసినప్పుడు, ఆకలితో అలమటిస్తున్న పేదవాళ్లకు కడుపునిండా అన్నం పెట్టినప్పుడు వచ్చే కిక్ ఎంతో బాగుంటుంది. చక్కగా చదివి ఒక మంచి పొజిషన్‌లో ఉన్నప్పుడు వచ్చే కిక్ వేరుగా ఉంటుంది. ఇటువంటి విషయాలను ప్రతీ విద్యార్థికి అటు తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు చిన్నతనం నుంచి చెప్పగలగాలిఅని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది..

# పాడిపంటలతో రైతులకు లాభసాటి




**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 5 :** రైతులు పంటలతో పాటు పాడి పశు వులు కూడా ఉండాలని పాడిపంటల ద్వారా రైతులకు చాలా లాభాదాయకంగా ఉంటున్నదని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. చిన్నదేవలాపురం, నారాయణపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పీఎం కిసాన్ క్రింద నమోదు నగదు జమ అయిందని అర్హత కలిగిన లబ్ధి పొందిన రైతులు సమర్థ రైతు సేవ కేంద్ర సిబ్బంది లాగిన్ లో అర్జీ నమోదు చేసుకోవాలని ఏవో తెలిపారు. రైతుల పొలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులను వివరించేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్థానిక రైతులతో కలిసి పొలాలను పరిశీలించిన అనంతరం గ్రామంలోని ప్రజలతో స్థానిక రైతు సేవ కేంద్రం నందు సమావేశాన్ని నిర్వహించారు. రైతులు పంటలు వేసుకొని మొదలు పంటలు నూరు పూలు చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికార సలహాలు సూచన తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని రైతులు రసాయనక ఎ రువులు వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులపై ద ృష్టి సారించాలని తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని ఏవో తెలిపారు. ప్రతి మహిళా రైతు పాడి పరిశ్రమపై ద ృష్టి సారించాలని సూచించారు. అనంతరం రైతులకు సేంద్రియ వ్యవసాయం లాభ సాటిగా ఉంటుందని, ఈ ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పంటలకు పంట బీమా చేసుకోవడానికి ఈ నెల 15 చివరి రోజు కావున పంటలు రుణాలు పొందిన బ్యాంకులో మీసేవ నందు పంట బీమా ప్రీమియం చెల్లించి రైతులు లబ్ధి పొందాలని, అలాగే పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఏవో పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు పశువైద్య సిబ్బంది శ్రీనివాసులు వ్యవసాయ విస్తరణ సిబ్బంది చక్రవర్తి రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**పాణ్యం,ఆగస్టు 5, పల్లె వెలుగు:** పాణ్యం మండల కేంద్రంలోని టీ,చంద్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గంజాయి,మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాలపై, సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు సీఐ కిరణ్ కుమార్ రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం బాగా పెరిగిపోయిందని,బ్యాంక్ అకౌంట్,పాన్ కార్ట్,ఆధార్ కార్డు,వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని,దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని,యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారన్నారు.గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్,సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదని,ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా,ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం చేడు అలవాట్లకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో జీవించాలి అని తల్లితండ్రుల ఆశలు నెరవేర్చి అధ్యాపకులకు, కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండాజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగ ృతం చేయాలన్నారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.సైబర్ నేరాల పట్ల,ర్యాగింగ్, సైబర్ క్రైమ్,మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై విద్యార్థి,విద్యార్థినులు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.రామన్,తెలుగు లెక్చరర్ రమేష్ బాబు, కళాశాల అధ్యాపక సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# అమ్మ పాలు పుట్టిన ప్రతి బిడ్డకు అందించాలి..

## ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి .



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో అమ్మపాలు పుట్టిన ప్రతి బిడ్డకు అందించాలి కార్యక్రమం పై అవగాహన, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు చాలా ఆరోగ్యాన్ని ఇస్తాయి. బిడ్డ ఎదుగుదలకు పోషకాలను అందిస్తాయి. రొమ్ముపాలలో యాంటీబాడీస్, విటమిన్లు, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి ఇనెక్షన్లు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడానికి శిశువుకు సహకరిస్తాయి. ఇంకా తల్లిపాలతో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయో చూద్దాం.

**బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల..** అప్పుడే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి, బిడ్డ తీసుకున్న ఆహారం తేలిగ్గా, సులభంగా జీర?ం కావడానికి తల్లిపాలే సరైనవి. ఈ తల్లిపాల ద్వారానే బిడ్డకు కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్లు, మిటమిన్లు, మినరల్స్, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం అందుతాయి. పాలీఅన్ శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ అనేది తల్లి పాలలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇది శిశువులో మెదడు పెరుగుదలకు సహకరిస్తుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించేందుకు ఈ పాలు మెరుగ్గా పనిచేస్తాయి. తల్లిపాలలో యాంటీబాడీస్ అధికంగా ఉన్నాయి. పిల్లల్లో చెవి ఇనెక్షన్లు, ఉబ్బసం, మధుమేహం, లుకేమియా, ఎస్ ఐ డి,ఊబకాయం, జీరా?శయ ఇనెక్షన్లను, ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధిని తగ్గిస్తాయి.

**తల్లిపాలతో కలిగే ప్రయోజనాలు..** తల్లిపాలు ఇచ్చే సమయంలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ విడుదల అవుతుంది. ఈ హార్మోన్ గర్భధారణ సమయంలో డెలివరీ సమయంలో ఏర్పడే ఒత్తిడిని తగ్గిస్తుంది. పిల్లలు పాల కోసం రొమ్మును పీల్చినపుడు ఆక్సిటోసిన్ హార్మోన్ రొమ్ము కణజాలం సంకోచించి, పాలు విడుదలయ్యేలా చేస్తుందిఅని అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్ కళావతి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు

**- అక్రిడిటేషన్ గడువు పొడిగించకుండా కొత్త అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి**
**- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**
**- సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పించాలి**
**- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా, డీఆర్వో కు వినతి**



కర్నూలు. ఆగస్ట్ 05 . పల్లె వెలుగు రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వీ సుబ్బయ్య, గౌరవ సలహాదారులు వైవీ క్రిషా?రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివరాజ్ కుమార్, అవినాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, చిరంజీవి, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు ధరణి కిషోర్, ఖలీల్, హుస్సేన్, మస్తాన్, ప్రకాష్, నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఆక్రిడిటేషన్ మంజూరులో అసంబద్ధమైన నిర?యాలు, నిబంధనలు విధించడం వల్ల 23 వేల నుంచి 9 వేలకు ఆక్రిడిటేషన్లు కుదించడం జరిగిందన్నారు. తాము అధికారంలోకి వస్తే అందరికీ ఆక్రిడిటేషన్లు ఇస్తామని కూటమి పార్టీల నేతలు చెప్పారన్నారు. అయితే ఏడాదిన్నర దాటిన ఇంతవరకు కొత్త ఆక్రిడిటేషన్ల ప్రక్రియ ప్రారంభించలేదన్నారు. మూడునెలలకు ఒక్క సారి పొడిగిస్తూ పోతూనే ఉన్నారన్నారు. దీంతో చాలా జర్నలిస్టులు హెల్త్ కార్డు అవకాశం కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆక్రిడిటేషన్లు రెన్యువల్ చేయకుండా కొత్త ఆక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తామని మానిఫెస్టో లో పెట్టారని, ఎన్నికల ముందు హడావిడి చేయకుండా ముందుగానే అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రద్దు చేయబడిన యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, బీహార్ రాష్ట్రాల తరహాలో సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వర్కింగ్ జర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ అమలు లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, హెల్త్ కార్డు కింద ట్రీట్మెంట్ ఇవ్వడానికి చాలా హాస్పిటల్ నిరాకరిస్తున్నాయని, అలాగే ట్రీట్మెంట్ చేయడానికి ముందుకు వచ్చిన ఆసుపత్రులు అదనంగా అమౌంట్ అడుగుతున్నారని ఆరోపించారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిల్లాల వారీగా త్రైపాక్షిక కమిటిలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయి ఆక్రిడిటేషన్ కమిటీల్లో జర్నలిస్టు యూనియన్లకు కు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలను సీఎం, మంత్రుల ద ృష్టికీ పలుమార్లు తీసుకెళ్లినా ఇంతవరకు స్పందన లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు రామయ్య, అశోక్ గౌడ్, మోహన్, ఇంతియాజ్, రాజశేఖర్, మల్లికార్జున, మంజు, రంగన్న, సుధాకర్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్, నాయకులు రఫీ, అంజి, వీడియో జర్నలిస్టులు చంద్ర శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

### ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి



నందవరం పల్లె వెలుగు ఆగస్టు 5 నందవరం మండలం హాలహర్వి గ్రామంలోని దేశాయ్ చెరువుకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి జలహారతి ఇచ్చారు. అనంతరం నీటిని దిగువకు విడుదల చేశారు. రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని ఎమ్మెల్యే జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు, ఈరన్న గౌడ్, సొసైటీ చైర్మన్ గోపాల్, గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు, డి ఈ, ఎస్సై కేశవ్, జయరాజు, మనీ ,ప్రభుదాస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు



# విద్యుత్ చార్జీల పెంపు ఆపాలి .

**స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలి.**
**సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. సిపిఐ వామపక్ష ప్రజాసంఘాల రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు విద్యుత్ డి ఈ కార్యాలయం ఎదుట సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు . అనంతరం విద్యుత్ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటా రాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ హాజరు కావడం జరిగింది. అనంతరం జరిగిన ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ , సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపుతో పేద మధ్యతరగతి వ్యాపారవేత్తలు ఆర్థికంగా స్థితికి పోతున్నారని అన్నారు. 2019. 20 నుంచి 2023. 24 సంవత్సరాల కు సంబంధించి విద్యుత్ రిటైర్ వ్యాపార లోటు పేరుతో రూ. 1271 కోట్ల ట్రూ అఫ్ భారం వేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్తు నియంత్రణ మండలికి ప్రతిపాదనలు పంపి బహిరంగ ప్రకటన చేశాయి అని తెలిపారు.

2014. 19 కాలానికి సంబంధించిన 3 వేల కోట్ల ట్రూ అఫ్ చార్జీలు వసూలు చేశారని చెప్పారు.చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 2022. 23. 2023. 24. సంవత్సరాల కాలానికి రూ. 15485 కోట్లు సర్దుబాటు చార్జీల భారం మోపారని తెలిపారు . 2024. 25. సంవత్సరానికి ప్రతి నెల యూనిట్కు 40 పైసలు చొప్పున ఒక్క సంవత్సరంలోనే రూ. 2.787 కోట్లు వసూలు చేశారు అని అన్నారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని అన్నారు. లేనియెడల మరో బషీర్బాగ్ ఉద్యమం రిపీట్ కాగలరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటేశ్వర్లు, బాలుడు, మా భాష, ఎం హబీబ్ బేగ్, సుబ్బరాయుడు, రవికుమార్ , నాగార్జున, మద్దిలేటి , రమాదేవి, రమ్మీ జాబి , పద్మావతి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు .




## స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలి




ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 5 ఆస్పరి మండల కేంద్రంలో స్థానిక బస్టాండు దగ్గరనుంచి ప్రజా సంఘాల ఐక్యవేదిక వామపక్షాలు పార్టీలు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి కరెంట్ ఏ ఈ ఆఫీస్ ముందు. ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి బాలకృష?సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బి వీరుపాక్షి సిపిఐ జిల్లా సమితి సభ్యులు, కే నాగేంద్రయ్య, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి రామాంజనేయులు, మధు రెడ్డి,సి ఈరన్న, పెద్ద వీరభద్ర ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తరుణ్, పార్టీ సభ్యులు చిన్న తిప్పన్న,వీరన్న వెంకట్రాముడు, రంగస్వామి,రాము.బద్రి ప్రకాష్, డివైఎఫ్ఐ నాయకులు గురు స్వామి,రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యువజన సంఘం విద్యార్థిసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేయాలి.

### డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం.




ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 5 కోసిగి మండలంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి, అలాగే సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి.అనంతరం వాల్మీకి సర్కిల్ దగ్గర డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, వినోద్ మాట్లాడుతూ కోసిగి మండలంలో విద్యారంగ సమస్యల పరిష్కరించాలని అలాగే హాస్టల్లో నెలకొన్న సమస్యలు కూడా పరిష్కరించాలి అదనంగా కోసిగి ప్రాంతంలో అదనంగా హాస్టల్ ఏర్పాటు చేయాలి అలాగే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. వెనుకబడినటువంటి ఈ ప్రాంతంలో సీజనల్ హాస్టల్స్ గురుకుల పాఠశాలలు అలాగే కేజీబీవీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము అలాగే విద్యార్థుల హక్కులను హరించే జీవోను తక్షణమే రద్దు చేయాలి. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం కాబట్టి తక్షణమే ఇచ్చినటువంటి సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులు రవి కిరణ్,అబ్రహం నరసింహులు,విష? తేజ్ పాల్గొనడం జరిగింది.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది.



**ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి..**
**వరి పంటకు ఇన్సూరెన్స్ చేసుకోవాలి..**
**మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.**



మహానంది, పల్లె వెలుగు కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని, ప్రతి రైతు వేసిన పంటలను సర్వే నెంబర్ వారిగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి .నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే రైతులు ఆందోళన చెందవద్దన్నారు. రైతుసేవా కేంద్రానికి వెళ్లి గ్రీవెన్స్ మాడ్యూల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.పొలం లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఓసీ రైతులు కౌలు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత పొందుతారని తెలిపారు.10 సెంట్లు కంటే తక్కువ పొలం ఉన్న వారికి,18 సంవత్సరాలలోపు ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ వర్తించదన్నారు. ఇన్కమ్ టాక్స్ పేయర్స్ ని, ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకానికి అనర్హులుగా చేయడం జరిగిందన్నారు.

ఎన్పీసీఐ ఇనాక్టివ్ ఉన్నవారు, మ్యాపింగ్ లేనివారు వెంటనే బ్యాంకుకు వెళ్లి తమ ఆధార్ నెంబర్ను బ్యాంకు అకౌంట్ నెంబర్ కు లింక్ చేసుకోవాలని, లేకపోతే అన్నదాత సుఖీభవ డబ్బులు పడవన్నారు. రైతులు ఎకరాకు రూ.800 ప్రీమియం చెల్లించి వెంటనే వరి పంటకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు.

## చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్న రావు ప్రమాణ స్వీకార మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మోడరేటర్ రూబెన్ మార్క్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార మహెూత్సవం గణముగా నిర్వహించారు.ప్రమాణ స్వీకార మహెూత్సవానికి వేలాదిమంది క్రైస్తవులు తరలివచ్చారు.భారీ ఊరేగింపు బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమంలో రాయలసీమ బిషప్ ఐజక్ వరప్రసాద్ , క ృష? గోదావరి బిషప్ జార్జ్ కొర్నేలియాస్ , డోర్నకల్ బిషప్ పద్మారావు , కోయంబత్తూర్ డిసెప్ట్ తిమోతి రవీందర్ , కరా?టక సదరన్ బిషప్ హేమచంద్ర కుమార్ , మధురై బిషప్ జయ సింగ్ ప్రిన్స్ ప్రభాకరన్ పాల్గొన్నారు.



# గ్రామాల సంపూర్ణ అభివృద్ధే లక్ష్యం





పాణ్యం, ఆగస్టు 5, పల్లె వెలుగు: గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామ అభివ ృద్ధికి, గ్రామ రక్షణకు తోడ్పాటు అందించడమే మా లక్ష్యమని బలపనూరు గ్రామ టిడిపి నాయకుడు శివశంకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వడ్డుగండ్ల రసూల్ పేట గ్రామాల మధ్య గల బ్రిడ్జి చుట్టుపక్కల గడ్డి,జమ్మూ,ముళ్లపదలతో అల్లుకొని పోవడంతో చిన్నపాటి వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడడం జరిగింది.ఈ సమస్యను బలపనూరు టిడిపి నాయకులు శివశంకర్ రెడ్డి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లడంతో సమస్యను పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ముందు చర్యగా మంగళవారం జెసిబి సహాయంతో బ్రిడ్జి చుట్టుపక్కల ఉన్న గడ్డి జమ్ము ముళ్లపొదలను తొలగించడం జరిగింది.ఎన్నో సంవత్సరాలుగా చిన్నపాటి వర్షాలకు ప్రజల రాకపోకలకు ఇబ్బందులుగా ఉన్న సమస్యను పరిష్కరించడంతో టిడిపి నాయకునికి గ్రామాల ప్రజలు క ృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి.

### ఏపీయూడబ్ల్యూజే నాయకులు.



పల్లె వెలుగు నంద్యాల. కూటమి ప్రభుత్వం జర్నలిస్టు లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని ఏపీడబ్యూజే నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల డిమాండ్స్ దే సందరరేగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు ఏపీయూడబ్ల్యూజే నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్, గౌరవ సలహాదారులు జనార్ధన్ రెడ్డి, కనకరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు, సీనియర్ జర్నలిస్టులు అనుముల శ్రీనివాసులు, ప్రబాకర్, ప్రియాంక, లక్ష్మీ, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్త డిమాండ్స్ దే సందరరేగా పాత అక్రెడిటేషన్ల గడువును ఇక ముందు పొడిగించకుండా, రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలని, రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలని, వర్కింగ్ జర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని, వర్కింగు జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్దరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇస్తామని మాట ఇచ్చాం... నిలబెట్టుకుంటున్నాం..





### సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తున్నాం... పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం గూడెం కొట్టాల వారికి పట్టాలు పంపిణీ చేస్తున్నామని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం అశోక్ నగర్ నగరపాలక సంస్థ పంప్ హౌస్ ప్రాంతంలో గూడెం కొట్టాల లో అత్యంత ఖరీదైన ఒక ఎకరం స్థలంలో 150 మందికి జీవో ఎంఎస్ నెంబర్:30 ప్రకారం ఇళ్ల పట్టాలను ప్రస్తుతం రెవెన్యూ శాఖ తరపున ఇస్తున్నామని ఆ తరువాత రిజిస్టర్డ్ పట్టాలను వారి పేరు మీద అందజేస్తామని మంత్రి టి.జి.భరత్ తెలియజేశారు. రాష్ట్రంలో ఈ జీవో నెంబర్ 30 ని జనవరి 2025 నెలలో ఇచ్చిన ప్రకారం మొదటి సారి మంత్రి నారా లోకేష్ గారి నియోజకవర్గం మంగళగిరి లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, రెండవ సారి కర్నూలులో ఇళ్ల పట్టాలు ఇచ్చి రికార్డ్ స ృష్టించడం జరిగిందని మంత్రి తెలియజేశారు.దీనిని ఇంత త్వరగా కార్యరూపంలో పెట్టడం వెనక కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ బి.నవ్య,ఆర్డిఓ తహసీల్దార్ ల కృషి ఉన్నదని వారికి ఈ సందర్భంగా క ృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పుడు మీకు కాలువలు, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, కరెంటు స్తంభాలు, రోడ్లు మున్సిపాలిటీ వారి ద్వారా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలియజేశారు.

ప్రజలు గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలు చాలా కష్టాలు, నష్టాలు అనుభవించారని దానిని గుర్తుపెట్టుకుని 164 సీట్లతో మా ప్రభుత్వాము ఏర్పాటుకు మద్దతు ఇచ్చి వారికి బుద్ధి చెప్పారని తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల మేరకు సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 15న మహిళలందరికీ రాష్ట్రమంతా తిరగే వెసులు బాటుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలియజేశారు. టిడ్కో గృహాలను ఈ సంవత్సరం చివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని, జగన్నాథ్ గట్టు లో గల ఇండ్లను కూడా అందుబాటులోకి తెస్తామని, అలాగే టీవీ9 కాలనీ ఇండ్లు మరియు కర్నూలు నగరంలో చాలా సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని ఈ సందర్భగా మంత్రి టి.జి. భరత్ తెలియజేశారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ మంత్రి భరత్ గారు జీవో 30 వచ్చినప్పటినుండి ప్రతి విషయాన్ని క్షుణ?ంగా పరిశీలిస్తూ 40 సంవత్సరముల నుండి నివాసం ఉంటున్న గూడెం కొట్టాల వాసులకు ఈ సంవత్సరం జనవరి లో ఇచ్చిన జీవో 30 ప్రకారం వారికి ఇళ్లపట్టాలను అందించే చర్యలు చేపట్టేందుకు తీవ్రంగా క ృషిచేసి మాకు అన్ని విధాల సహకరించి ఈరోజు 150 మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయించారని రేపటినుండి ఆ స్థలాలు మీ సొంతమని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 30 ప్రకారం గూడెం కొట్టాలలో 150 మందికి ప్రస్తుతం రెవెన్యూ పట్టాలు ఇస్తున్నామని ఆ తర్వాత రిజిస్టర్ పట్టాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భగా లబ్ధిదారులు మక్తుమ్ బీ మరియు హుస్సేన్ బీ మాట్లాడుతూ.. మేము గత 40 సంవత్సరాలు నుండి ప్రతి ప్రజా ప్రతినిధిని ఇళ్ల పట్టాలు ఇవ్వండి అని వేడుకున్నాము కానీ ఎవరు మాకు న్యాయం చేయలేదు. యువగళం పాదయాత్ర సందర్భగా నారా లోకేష్ గారు వాగ్దానం చేశారు, ఇప్పుడు మంత్రి టి. జి.భరత్ గారు మరియు అధికారులు మాకు న్యాయం చేశారని మంత్రికి, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భగా 150 మందికి మంత్రి అధికారుల చేతులు మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్డిఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దారు ఆంజనేయులు, మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు గూడెం రాజశేఖర్, మనోజ్ ప్రజలు పాల్గొన్నారు.





## ప్రజల మధ్య బర్త్ డే వేడుకలు జరుపుకోవడం నా అదృష్టం..

### రాష్ట్ర మంత్రి టీజీ భరత్

### కర్నూల్లో ఘనంగా టీజీ భరత్ జన్మదిన వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల మధ్య బర్త్డే వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్ లో మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు, వివిధ పార్టీల నాయకులు బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ లోని వివిధ వార్డుల్లో తిరుగుతూ నాయకులు ప్రజలతో కలిసి బర్త్డే వేడుకలు జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అన్నదానం, రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు.

**ప్రత్యేక పూజలు:** మంత్రి టీజీ భరత్ స్వగ ృహంలో వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఆ తర్వాత జిల్లా గోరక్షణ మహా సంఘం గోశాలలో టీజీ భరత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు నమస్కారం చేసి ప్రదక్షిణలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఓల్డ్ బస్టాండులోని ఓపెన్ ఎయిర్ థియేటర్ లో పాస్టర్లు ప్రార్థన చేసారు. అనంతరం చిన్న అమ్మవారి శాలలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.

**సేవా కార్యక్రమాలు:** పెద్ద మార్కెట్ లోని చేపల మార్కెట్ వద్ద టీడీపీ నాయకులు చేపల రమేష్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని మహిళలు, వ ృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. డి.వి.ఆర్ సంస్థల తరుపున గోశాలకు ట్రాక్టరును మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా వెంకటేశ్వర రెడ్డి అందించారు. అనంతరం సి.క్యాంపులో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆ తర్వాత శ్రీరామ్ నగర్లో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని టీజీ భరత్ ప్రారంభించారు. అనంతరం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్ట్రెచర్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మౌర్య ఇన్ లో పేపర్ ప్లేట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ మిషన్లను మహిళలకు మంత్రి టీజీ భరత్ పంపిణీ చేశారు. అంతకుముందు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1, 2, 10, 11, 12, 48, 49, 50, 51, 52 వార్డుల నాయకులు, కార్యకర్తలు వచ్చి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. గజమాల వేసి అనంతరం కేక్ కట్ చేయించారు. జమ్మిచెట్టు ప్రాంతం, సి.క్యాంపు టీజీవీ కళా క్షేత్రంలో ప్రాంతంలో వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి టీజీ భరత్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. 4, 5, 6, 7, 8, 9, 14, 15, 16, 17, 18, 22, 23, 24, 25 వార్డుల నాయకులు, కార్యకర్తలు వచ్చి మంత్రి టీజీ భరత్ కు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలో వేశారు.

## నూలి పురుగుల నివారణ లక్ష్యం



### డాక్టర్ ముఖేష్

**శిరివెళ్ళ :- పల్లె వెలుగు** మంగళ వారం నాడు స్థానిక ఆసుపత్రి నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన శిక్షణా కార్యక్రమండాక్టర్ ముకేశ్ మరియు డాక్టర్ ఆంజనేయులు సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భగా డాక్టర్ ముఖేష్ మరియు డాక్టర్ ఆంజనేయులు మాట్లాడారు. నులిపురుగుల నివారణ కార్యక్రమం ఆగస్టు 12వ తేదీన అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు, కళాశాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఇస్తున్నట్లు తెలిపారు. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పిల్లలందరికీ ఆల్బెండజోల్ ఇప్పించి ఈ యొక్క నులి పురుగుల నుండి వచ్చే ముప్పును కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఇది మట్టి ద్వారా వ్యాపించే వ్యాధి అని చేతులు సరిగ్గా కడుక్కోకపోవడం పాదరక్షలు ధరించకపోవడం బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల నులిపురుగుల సంక్రమణం జరుగుతుందని తెలిపారు. చిన్నపిల్లల్లో రోగనిరోధక వ్యవస్థ తక్కువగా ఉండటంవల్ల వాళ్ళు తరచూ సూక్ష్మ జీవుల బారిన పడతారని ముఖ్యంగా ఒకటి నుండి 14 సంవత్సరాలలోపు పిల్లల్లో ఇది కనిపిస్తుందని తెలిపారు. నులిపురుగులు ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని తెలిపారు. రక్తహీనత, పోషకాహార లోపం చర్మ సంబంధ సమస్యలు,దురద, ఆకలి మందగించడం, కడుపునొప్పి, అలసట నీరసము, జ్వరము వస్తుందని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు మేరకు ఏడాదికి రెండుసార్లు జాతీయ ప్రభుత్వం నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ శరీరానికి బయట నుండి పంపించిన పోషకాలు అన్ని ఈ నులి పురుగులే తిని వేస్తాయని తెలిపారు. దీనివలన రక్తహీనత పోషకాహార లోపం ఏర్పడమే కాకుండా పిల్లలు బరువు పెరగకపోవటం ఎత్తు పెరగకపోవడం కూడా జరుగుతుందని తెలిపారు పిల్లల్లో ఏకాగ్రత లోపించి చదువునందు శ్రద్ధలేకుండా పోతుందని తెలిపారు పిల్లల గైర్హాజరు పెరుగుతుందని తెలిపారు.కాబట్టి పిల్లలందరికీ తప్పనిసరిగా ఏడాదికి రెండుసార్లు నులిపురుగుల నివారణ మాత్రలు ఇప్పించాలని తెలిపారు. తదనంతరం



సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. నులిపురుగుల సంక్రమణ ఉన్న పిల్లవాడు నులిపురుగుల గుడ్లు ఉన్న మలంతో నేలను కలుషితం చేస్తాడని ఈ గుడ్లు నేలలో లార్వాలుగా వ ృద్ధి చెందుతాయని మిగతా పిల్లలు ఈ గుడ్లు మురికి చేతుల ద్వారా మరియు కాళ్లకు చెప్పులు లేకుండా తిరగడం ద్వారా లార్వా చర్మంలోనికి తెచ్చుకొని పోవడం వల్ల నులిపురుగుల సంక్రమణకు గురవుతాడని తెలిపారు. నులిపురుగుల నివారణ కార్యక్రమం సమాజంలో బాధ్యతగా భావించి పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించి ఈ యొక్క నులి పురుగుల నుంచి వచ్చే ముప్పును కాపాడుకోవచ్చని తెలిపారు. నూరు శాతం-కవరేజీ లక్ష్యంగా విద్యా వైద్య,ఐసిడిఎస్ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. నులిపురుగుల నివారణ శిక్షణా కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే టీ తాగుదాం చర్చించుకుందాం

### - ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రప్ప.

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ నూతనంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నంద్యాల జిల్లా చిన్న నీటి పారుదల శాఖ కార్యాలయం ఆవరణంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప నిర్వహించారు. ఈ సందర్భగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగుల బకాయిలు పరిష్కరించాలని సమస్యల తోరణం తో ధర్నాలకు వెళితే ఉద్యోగులను దేశద్రోహుల భావించి మన రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ ని అరెస్టు చేసే ప్రయత్నం చేశారన్నారు. అయితే ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 35 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా చెల్లిస్తారో అర్థం కావడం లేదన్నారు. అందుకని జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసుకోవడం వలన ఇటు ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్యోగుల కల అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతుందని రాష్ట్ర అధ్యక్షులు అభిప్రాయమని నాగేంద్రప్ప పేర్కొన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తమ సంఘం ద ృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి క ృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వానికి విన్నవించారు. కార్యక్రమం అనంతరం రాష్ట్ర అధ్యక్షుకు కె ఆర్ సూర్యనారాయణ జన్మదినోత్సవం సందర్భగా కేక్ కట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, కార్యదర్శి తిరుపాల్, ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, విజయలక్ష్మి, సునీల్ కుమార్, ఎన్.యం. ఆర్. మినిమం, టైమ్ స్కేల్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, మరియు నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కార్య వర్గ సభ్యులు దావూద్ ఖాన్, బుల్లెట్ భాష, రఫీ, ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏ డి ఏ విజయశేఖర్ ఉద్యోగులు , మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.




## మహానంది క్షేత్రంలో 8న సామూహిక వరలక్ష్మి వ్రతం..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 8వ తేదీ శ్రావణ మూడవ శుక్రవారం పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని పేర్కొన్నారు. మంగళవారం దేవస్థానం కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. వరలక్ష్మీ వ్రతంలో పాల్గొనే మహిళలకు అవసరమైన పూజ సామాగ్రి, ప్రసాదాలు దేవస్థానం ఆధ్వర్యంలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వరలక్ష్మీ వ్రతం అనంతరం వాయన,తాంబూలాదులు ఇచ్చి భోజనాధికములు ఏర్పాటు చేయడమైందన్నారు.నంద్యాల ఏజీఎన్ జువెలరీస్ యజమానులు అవ్వారుగౌరీనాథ్ ,సరస్వతి దంపతుల సహకారంతో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు వందలాదిగా తరలివచ్చి వరలక్ష్మి వ్రతంలో పాల్గొని తరించగలరు అని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, ఇన్చార్జి ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు

బుధవారం 06-08 -2025

# మెడకు విద్యుత్ వైర్లు బిగించుకున్న నిరసన తెలిపిన అఖిలపక్షం

## ఆదాని ఆస్తుల పెంపు కోసం స్మార్ట్ మీటర్లు, ప్రజల జేబులు లూటీ చేస్తున్న కూటమి ప్రభుత్వం

**పోరుమామిళ్ల ఆగస్టు 5 పల్లె వెలుగు** పోరుమామిళ్ల పట్టణంలో స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అఖిలపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అన్న నినాదంతో విద్యుత్ కార్యాలయం వరకు నిరసన తెలియజేసి ఏఈ రవిచంద్ర కు వినతి పత్రం జరిగింది ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అన్వర్ భాష, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మనోజ్ కుమార్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని వారు కోరారు. అలాగే కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం , గతంలో పనిచేసిన వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచితే, కూటమి ప్రభుత్వం యధావిధిగానే కొనసాగిస్తుందని. గతంలో ప్రతిపక్షంలో ఉన్నటువంటి టిడిపి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని పెట్టి ఎక్కడ స్మార్ట్ మీటర్లు బిగించిన అక్కడికి వెళ్లి పగలగొట్టమని స్వయానా లోకేష్ గారు చెప్పడం జరిగింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో పెంచినటువంటి విద్యుత్తు చార్జీలను అలానే సాగిస్తూ పేదలను ఇబ్బంది పెట్టడం ఏ మాత్రం తగదని వారన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు ఎక్కువగా పెంచి పేదలపై భారాన్ని మోపడం తగదని వారు మండిపడ్డారు. ఐదేళ్ల తర్వాత కూడా లోటు వచ్చిందని పేరుతో ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు పేరుతో జనం నుండి వసూలు చేసే విధానాన్ని సంస్కరణలో భాగంగా టిడిపి ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిందని అక్రమ ఒప్పందాలు అవినీతి చర్యలతో ఖర్చులు పెంచి ప్రజల నుండి ఈ సర్దుబాటు చార్జీల వసూలు చేయడం అన్యాయం అదనంగా 3000 కోట్లు ట్రూ ఆఫ్ చార్జీలు గత 36 నెలల నుండి వసూలు చేస్తున్నారు ప్రతినెల అదనంగా 40 పైసల ఇంధన సర్దుబాటు చార్జీల బాదుడు సాగుతూనే ఉంది ఈ ఒక్క సంవత్సరంలోనే 2007 కోట్లు అదనపు భారం వేశారని ఒకవైపున మిగులు ఉందని చెబుతూనే అదనపు సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని వ్యాపారులు చిన్న పరిశ్రమలపై విద్యుత్తు సుంకం యూనిట్కు ఆరు పైసల నుండి 100 పైసలు కు వైసిపి




ప్రభుత్వం పెంచింది కూటమి ప్రభుత్వం దాన్ని తగ్గించకపోగా చట్ట సవరణ చేసి భారం కొనసాగిస్తున్నదని అదనపు లోడు పేరుతో డెవలప్మెంట్ చార్జీలు వినియోగదారుల డిపాజిట్ల సాకుతో వేల రూపాయలు దొడ్డి దారిన వసూలు చేస్తున్నారు ఈ భారాలు అన్నిటిని కప్పిపుచ్చి ?450 కోట్లు చార్జీలు ట్రూ డౌన్ ద్వారా తగ్గిస్తున్నట్లు నమ్మబలుకుతున్నారు ఆదాయాలు పెరగక కరెంటు బిల్లులు కట్టలేక జనం అవస్థలు పడుతున్నారని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, సఫా, వీరయ్య, చాంద్ భాషా, గురమ్మ, షాహిదా, జ్యోతి, ఆదెమ్మ, సిపిఎం నాయకులు గౌసియా, శ్రీను, రఫాయల్, రాజు, లోర్దు మేరీ,, వ అధిక సంఖ్యలో మండల నాయకులు ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్, ఏఐటీయూసీ, ఇన్సాఫ్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## గర్భవతుల నమోదులతో ప్రయోజనాలు అధికం



**మహానంది, పల్లె వెలుగు** గ్రామాల్లోని ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు గర్భవతుల నమోదులవల్ల ఎన్నో మేలైన ప్రయోజనాలు అందుతాయని నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా అధికారి డాక్టర్ అంకిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడేను పురస్కరించుకొని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.. గర్భవతి, బాలింతలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన ఉచిత వైద్యసేవలు, ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా 70 సంవత్సరాల పైబడిన వారికి కేంద్రం అందిస్తున్న రూ. 5 లక్షల వరకు వైద్యఖర్చులను ఏ కార్పోరేట్ ఆసుపత్రిలోనైనా ఆరోగ్యసేవలు అందుకోవచ్చన్నారు. గ్రామాల్లో మరింత ప్రచారంచేసి నమోదులయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ నజీరున్, డాక్టర్ భగవాన్ దాస్, డాక్టర్ వేణు కార్తికేయ, పీహెచ్ఎన్ అమీనాబీ, ఎంపీహెచ్ఈవో హుస్సేన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మైలవరం లో సామాజిక తనిఖీ ప్రజావేదిక...!!!



**మైలవరం ఆగస్టు 5 పల్లె వెలుగు** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి 20 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈనెల 6 వ తేదీ అనగా బుధవారం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో ఏప్రిల్ 1 2024 నుండి మార్చి 31,2025 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రజావేదిక జరగనుందని, కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని ఎంపీడీఓ తెలిపారు.

## ఐదు వారాలుగా ఎస్సై లేనిదొర్నిపాడు పోలీస్ స్టేషన్

### -గతేడాదిలో ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్లు బదిలీ సబ్




**దొర్నిపాడు ఆగస్టు 5 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు పోలీస్ స్టేషన్ నందు గత నాలుగు వారాల నుంచి సబ్ ఇన్స్పెక్టర్ లేక శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మండలంలో విచ్చల విడిగా బెల్టుషాపులు ఉండటంతో దీని వల్ల అసాంఘీక కార్యకలాపాలు చోటు చేసుకునే సందరాలేు దాపురించాయి. ఇటీవలే గోవిందిన్నే ,కొత్తపల్లి గ్రామాలలో దొంగలు చోరీలకు ఎత్నించినసంఘటనలుకూడా కలవు, గత సంవత్సర కాలంలోనే ముగ్గురు ఎస్ఐలు బాధ్యతలు నిర్వహించి వెళ్లిపోయారు. ఎన్నికల సమయంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తిరుపాలు బదిలీపై వెళ్లడంతో 2024 ఫిబ్రవరి 28న ఎస్సైగా సురేష్ బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలుజరిగేలా తన బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయన్ను బదిలీ చేశారు. 2024 ఆగస్టు 21న ఎస్ఐగా వెంకటేష్ విధుల్లో చేరారు. ఈయన కొన్ని రోజులు అనంతరం సెలవుల్లో వెళ్లడంతో రెండు నెలలకు మరో ఎస్ఐ హనుమంత రెడ్డి 2025 ఫిబ్రవరి 13న బాధ్యలు స్వీకరించారు. ఈయన కేవలం 25 రోజుల మాత్రమే విధులు నిర్వహించి మార్చి 9న రాత్రికి రాత్రే బదిలీ ఉత్తర్వులు రావడంతో రిలీవ్ అయ్యి వెళ్లిపోయారు. దీంతో నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి సత్యనారాయణను బదిలీపై పంపారు. ఈయన కేవలం 90 రోజులు మాత్రమే ఉండి జూన్ 30న ఎస్ఐ సత్యనారాయణ పదవీ విరమణ చేశారు. అప్పటి నుంచి దొర్నిపాడుకు ఎస్ఐ లేక పోవడంతో ఉన్న పోలీసులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక చిన్న స్టేషన్ కావడంతో ఎవ్వరూ ఇక్కడికి రావడానికి సుముఖత చూపడం లేదని తెలుస్తుంది. నెల రోజులుగా ఎఎస్ఐ రంగయ్య స్టేషన్ భారాన్ని భూజాన వేసుకోవాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి మాస్టేషన్కు ఎస్ఐ కావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం.....సిడిపిఓ తేజేశ్వరి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేష్టమని ఐసిడిఎస్ సిడిపిఓ తేజస్వరి అన్నారు. మంగళవారం మండల కేంద్రం రుద్రవరంలోని మూడవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందరరేగా తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. తల్లిపాల వలన కలిగే ప్రయోజనాలు పోత పాల వలన వచ్చే జబ్బులు నష్టాలు గురించి సిడిపిఓ అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు పట్టాలని సూచించారు. కాన్పు అయిన తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల వలన పిల్లలకు కలిగే ప్రయోజనాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం వారికి బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రషీదా బేగం ఆయా అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర సందర్శన...

### ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు.



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం మోడల్ స్కూల్ విద్యార్థులు అగ్రికల్చర్ సబ్జెక్ట్ లో భాగంగా ఒకేషనల్ ట్రైనర్ జ్యోతి ప్రియ ఆధ్వర్యంలో ,ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన విద్యార్థులు సమీపంలోని వ్యవసాయ పొలాలను సందర్శించి వరిమడి లో అందరూ కలిసి నాటు వేశారు. అదేవిధంగా పెంపకం విధానాలు, నేల రకాలు, సేంద్రీయ ఎరువుల ఉపయోగం, నీటి నియంత్రణ పద్ధతులు వంటి అనేక అంశాలపై అవగాహన చేస్తూ , ఆ రైతులు ద్వారా ఎలా పంటలు పండిస్తున్నారని తెలుసుకున్నారు. ఈ ఫీల్డ్ విజిట్ ద్వారా విద్యార్థులు పాఠశాల తరగతుల్లో నేర్చుకునే సిద్ధాంతాల ప్రాక్టీసు ఉపయోగాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశం పొందారు అని అన్నారు. విద్యార్థుల్లో వ్యవసాయంపై ఆసక్తి పెరిగేలా చేయడం,తల్లి తండ్రులు ఎలా కష్ట పడుతూ ఉన్నారో ఇక్కడ చూశారు, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ప్రిన్సిపాల్ అన్నారు. అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియ విద్యార్థులకు చక్కటి మార్గనిర్దేశనం అందించారు అన్నారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్ ,హిందీ నాగరాజు, తెలుగు దివాకర్, ఉపాధ్యాయ బ ృందం,నాన్ టీచింగ్ సిబ్బంది,తల్లి తండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థుల నైపుణ్య అభివ ృద్ధికి ఇలాంటి ఫీల్డ్ విజిట్స్ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

## మనమిత్ర సేవలు సద్వినియోగం చేసుకోండి......


### పర్యవేక్షణ అధికారి సుబ్రమణ్యం.



**రుద్రవరం.పల్లె వెలుగు :** మనమిత్ర సేవలు సద్వినియోగం చేసుకోవాలని మండల పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, ఎంపీపీ బాలస్వామి తెలిపారు. మంగళవారం మండల కేంద్రం రుద్రవరంలోని ఆయా వీధుల్లో గల ప్రజల కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆయాగ్రామ పంచాయతీల కార్యాలయంలో ఐదో తేదీ రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను వాట్సాప్ లో సులభంగా పొందవచ్చున్నారు. 9552300009 అనే మన మిత్ర వాట్సాప్ ద్వార సేవలను సులభంగా పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్ రెడ్డి, గోపాల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో ప్రతిష్టాత్మక శ్రీ స్వామి నారాయణ గురుకులం ఏర్పాటుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలో ప్రతిష్టాత్మక శ్రీ స్వామి నారాయణ గురుకులం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు.మంగళవారం కలెక్టరేట్ లోని క్యాంపు కార్యాలయంలో శ్రీ స్వామి నారాయణ గురుకులం ట్రస్ట్ ప్రతినిధులు సుఖ్ వల్లభ్ స్వామి, సద్గుణ్ ప్రియ్ స్వామి జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక విద్యా సంస్థ శ్రీ స్వామి నారాయణ గురుకులం ను జిల్లాలో ఏర్పాటు చేసేందుకు భూమిని పరిశీలించడం జరిగిందని తెలిపారు.. దిన్నె దేవరపాడు పరిధిలోని ట్రిబుల్ ఐటీ డిఎం దగ్గర, కల్లూరు మండలం లక్ష్మీపురం దగ్గర, ఎమ్మిగనూరు మండలంలోని బనవాసి దగ్గర గురుకులం ఏర్పాటు చేసేందుకు భూమిని పరిశీలించామని కలెక్టర్ తెలిపారు..కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు రూరల్ తహసీల్దార్ రమేష్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు సంస్థ ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు..

## వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై - పీరయ్య యాదవ్



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** వాహనదారులు వర్షాలు పడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని శిరివెళ్ళ సబ్ ఇన్స్పెక్టర్ పీరయ్య యాదవ్ పేర్కొన్నారు.ఈ సందరరేగా ఎస్.ఐ పీరయ్య మీడియాతో మాట్లాడుతూ... మండలంలో చెరువులు , కుంటలు నిండాయని రైతులు , వాహనదారులు చెరువులు , కుంటల వద్ద రాకపోకలు సాగించే తరుణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు లైసెన్సులు వెంట ఉంచుకోవాలని, లేదంటే కేసులు పెడతామని ఎస్ఐ పీరయ్య హెచ్చరించారు.ప్రతి ద్విచక్ర వాహనదారులు వర్షాకాల నేపథ్యంలో పలు జాగ్రత్తలు పాటించి సురక్షిత గమ్యం చేరుకోవాలని కోరారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువును పెంపు



**సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 5** సి బెలగల్ మండలంలోని కొండాపురం ,ముడుమాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పొలం పిలుస్తుందనే కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువును ఆగస్టు చివరిదాకా ఇవ్వడం జరిగింది. కావున రైతు సోదరులు పంటల బీమా ఇన్సూరెన్స్ చేసుకోదలచిన వారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా కొండాపురం, ముడుమాల నదితీర ప్రాంతాలైన పత్తి పంట పొలాల్లో క్షేత్రస్థాయి పత్తి పంటలో గులాబి రంగు పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేశారు. అనంతరం ఎకరంనకు 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలను, పసుపు తెలుపు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వీహెచ్ఏ విజయలక్ష్మి మరియు విఎఏ ఆఫ్రిన్ ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో ప్రభుత్వం

### వాట్సాప్ లో మనమిత్ర సేవలు: పెసరాయి చాంద్ బాషా: జనసేన నాయకులు:




**శిరివెళ్ళ: పల్లె వెలుగు** -మనమిత్ర సేవలు సద్వినియోగానికై ఈరోజు శిరివెళ్ళ గ్రామ పంచాయతీ సెక్రటరీ అశ్విని కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది , సచివాలయం సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామ పరిధిలోని ఆయా ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం పిలుపునిచ్చారు. ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను వాట్సాప్ లో సులభంగా పొందవచ్చున్నారు. 9552300009 అనే మన మిత్ర వాట్సాప్ ద్వార 200 సేవలను సులభంగా పొందవచ్చున్నారు. ప్రభుత్వం సూచించిన నెంబర్ మినహా మిగిలిన నంబర్లకు మెసేజ్ లు చేసి సమాధానాలు చెప్పి మోసపోవద్దని ఈ సందరరేగా తెలియజేశారు. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పై ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

## స్మశానాన్ని కాపాడుకుందాం ! కదిలిరండి !!



**.పోరుమామిళ్ల, ఆగస్ట్ 5 పల్లె వెలుగు** పట్టణంలోని చిదానందనగర్, ఓఎల్ఎఫ్ ప్రక్కన వున్న సర్వే నెంబర్ 165 లో ఎకరా 10 సెంట్లలో వున్న రజకుల స్మశాన వాటిక కంపచెట్లు, ముళ్లపొదలు, రాళ్లు, రప్పలతో కప్పబడి ఎలాంటి వసతులకు నోచుకోకుండా అధ్వాన్న పరిస్థితుల్లో ఉందని, భవిష్యత్ లో ఆక్రమణలకు గురై కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని రజక కమ్యూనిటీకి చెందిన జెడ్ పి హై స్కూల్ మాజీ చైర్మన్ బొజ్జా చిన్న గురప్ప, బొజ్జా దుబాయ్ శీను ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్మశాన వాటిక వద్ద విలేఖరులతో మాట్లాడుతూ... త్వరలో స్మశానాన్ని ఆనుకొనివున్న బెల్లగడ్డ కాలువ ప్రక్కనే ప్లాట్లు వేసే అవకాశం ఉందని, కులస్తులము అందరమూ కలిసి స్మశానవాటిక హద్దుల వరకు ప్రహరీ గోడ నిర్మించుకోవాలని, నీటి కోసం బోరు వేసుకోవాలని, మహిళలకు పుస్తె, పూస తీయాల్సి వచ్చినపుడు ఇబ్బందులు లేకుండా రెండు రూములు కూడా ఏర్పాటు చేసుకుంటే మంచిగా ఉంటుందని అన్నారు. మన స్మశానవాటికలో ఇతరులు కూడా అంత్యక్రియలు నిర్వహించుకొంటున్నారని, ఈ విషయం మీద కూడా అందరం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే సమాధుల నిర్మాణం చేపట్టకుండా నిలువరించాలని వున్న కొద్దిపాటి స్థలంలో సమాధులు కడుతూ పోతే రాబోయే వాళ్లకు స్థలం ఉండదని, చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. 2023లో ఎన్నికలకు ఒక సంవత్సరం ముందు ఎంఎల్సీ గోవిందరెడ్డి, కరెంటు రమణా రెడ్డి ద ృష్టికి ఈ విషయం తీసుకుపోయి అడగడం జరిగిందని, జగన్ సార్ ద ృష్టికి తీసుకోపోయి రెండు నెలల్లో స్మశానానికి నిధులు చేకూ ర్చుతామని అన్నారని, ఒక వేళ ప్రభుత్వం నుంచి సహకారం అందకపోతే స్వంత నిధులు వెచ్చించి సాయం చేస్తామని ఆరోజు వాళ్లిద్దరూ హామీ ఇచ్చారని, చివరకు జగన్ సార్ స్పందించలేదని చేతులెత్తేశారని బాధను వ్యక్తం చేశారు. ఎంపి నిధుల నుంచి రెండు, మూడు లక్షలు ఇస్తామంటే అవి ఎందుకూ సరిపోవని వద్దనడం జరిగిందని గురప్ప అన్నారు. స్మశాన వాటిక నిర్మాణం కోసం 20 లక్షల వరకు అవసరం ఉంటుందని అన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు, అధికారులు కూడా అన్ని విధాల సహకరించాలని గురప్ప కోరారు. పట్టణంలో అన్ని ప్రాంతాల్లో వున్న రజకులు అందరూ కలిసి రావాలని, అందరమూ కలిసి మన స్మశానవాటికను అన్ని వసతులతో అందంగా పునర్ నిర్మించుకుందామని, భవిష్యత్ లో ఆక్రమణలకు గురి కాకుండా కాపాడుకుందామని బొజ్జా గురప్ప, బొజ్జా శ్రీను రజకులకు పిలుపునిచ్చారు.

## ఈరోజు కార్యక్రమము ఒంటిమిట్టకు బద్వేల్ డిసి గోవిందరెడ్డి.ఎమ్మెల్యే సుధమ్మ.

### వైసీపీ సభ సహోదరుడు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు



**పోరుమామిళ్ల ఆగస్టు 5 పల్లె వెలుగు** ఈరోజు ఒంటిమిట్ట జడ్పిటిసి ఇరగమ్ రెడ్డి సుబ్బారెడ్డి కి మద్దతుగా జరిగిన ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ రెడ్డి గారు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గారు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ గారు వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గారు లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ్యులు రమేష్ రెడ్డి గారు బద్వేల్ నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు ప్రచారంలో ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందరరేగా నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ జగనన్న పై ఉన్న అభిమానమే ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతారని ఆయన అన్నారు

# ఆదాయం పెంచి.. అభివృద్ధి చూపిస్తాం

**స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటాం**

**కీలక అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మున్సిపల్ కార్పొరేషన్‌కి ఆదాయాన్ని పెంచి, వాటితో నగరాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం ఆయన, ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి రెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి కీలకమైన మూడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా 13వ వార్డు ఆనంద్ థియేటర్ ఎదురుగా హంద్రీ నది వద్ద రూ.15 లక్షలతో పాకెట్ పార్కులో పచ్చదనం ఏర్పాటుకు, 2వ వార్డులో క్రెడాయ్ అధ్వర్యంలో గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే 19వ వార్డు జొహరపురం రోడ్డున నగరపాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్‌ను ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పన్నుల మీదే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ వనరుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మరో పెట్రోల్ పంప్‌ను ఏర్పాటు చేశామని, కార్పొరేషన్ వాహనాలు కూడా ఇక్కడి ఇంధనాన్నే వినియోగించుకోవడం ద్వారా ప్రజాధనాన్ని ఆదా చేయవచ్చన్నారు. ఆనంద్ థియేటర్ ఎదురుగా హంద్రీ నది ఒడ్డున మునుపు డంప్ ఏర్పడి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఉండేదని, ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి పాకెట్ పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఇప్పటికే గ్రావెల్, ఫెన్సింగ్ పనులు పూర్తి అయ్యాయని, త్వరలో పచ్చదనం పెంపునకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తు ఆహ్లాదంగా, ఆకర్షణీయంగా గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తాం పాత నగరంలో పురాతన కట్టడమైన గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొచ్చి, పరిసరాల ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. తమ విజ్ఞప్తి మేరకు క్రెడాయ్ సంస్థ గడియారం ఆసుపత్రిని దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిందని, ముందుగా రూ.20 లక్షలతో ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.



**కల్లూరు ప్రాంత రూపురేఖలు మారుస్తాం** కల్లూరు అర్బన్ రూపురేఖలను మారుస్తామని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. 16 వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో రూ.50 కోట్ల ప్రత్యేక నిధులతో మౌలిక వసతుల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధుల ఆలోచనల మేరకు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నమన్నారు. కార్పొరేషన్‌కి ఆర్థిక వనరుల సమకూర్చేందుకు ప్రజాప్రతినిధులు సంపూర? సహకారం అందిస్తున్నారని కొనియాడారు. క్రెడాయ్ సంస్థ గడియారం ఆసుపత్రిని దత్తత తీసుకునేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో నగరాన్ని తీర్చిదిద్దుతామని కమిషనర్ పేర్కొన్నారు.

## ప్రజలను కార్పొరేట్లకు దోచిపెట్టె కరెంట్ స్మార్ట్ మీటర్ వద్దు పాత కరెంటు మీటర్ లను కొనసాగించాలి



గూడూరు పల్లెవెలుగు ఆగస్టు 5 ప్రజలను కార్పొరేట్లకు దోచిపెట్టె కరెంట్ స్మార్ట్ మీటర్ వద్దని,సెఖి ఒప్పందం రద్దు చెయ్యాలని,పాత కరెంటు మీటర్ లను కొనసాగించాలని కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక మండల నాయకులు జే,మోహన్ డిమాండ్ చేశారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు,వ ృత్తిదారులసంఘం,కెవిపిఎస్,డివైఎఫ్, హమాలి, డప్పు కళాకారుల సంఘం,కార్మిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను, రద్దు చేయాలని,ఆదాని చేసుకున్న సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని,ట్రూ ఆఫ్ చార్జీలు,ఇతర సర్ చార్జీల పేరుతో ప్రజల దగ్గర నుండి దొంగ చాటున వసూలు చేసే కరెంటు బిల్లు లను రద్దు చేయాలని కోరుతూ.గూడూరు లోని విద్యుత్ కార్యాలయం ముందు హమాలి సంఘం నాయకులు క ృప, మద్దిలేటి ల అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస నాయక్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది,,ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సిఐటియు డివిజన్ కార్యదర్శి

జే మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రవి, వ ృత్తిదారుల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు,కెవిపిఎస్ మండల నాయకులు కే,రాజశేఖర్, నాగరాజు, రైతు సంఘం మండల నాయకులు కోటయ్య, డివైఎఫ్ఐ మండల నాయకులు మధు, డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు దానమయ్య, సిఐటియు నాయకులు దానమన్న, శాంతన్నలు మట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ రైతులకు రాష్ట్ర ప్రజలకు స్మార్ట్ మీటర్లను పగల గొట్టండి,స్మార్ట్ మీటర్ల ద్వారా కరెంట్ బిల్లులు పెరుగుతాయని ప్రజలు నష్టపోతారని ప్రచారం చేశారని గుర్తు చేశారు,అదే పనికిమాలిన పనిని తెలుగుదేశం కూటమి ప్రభుత్వము వాటిని రద్దు చేయకుండా అమలు చేయడమే కాకుండా చిన్న చిన్న వ్యాపార సంస్థలను భయపెట్టి దొంగ చాటున బిగించారని,ఇప్పుడు నివాస ప్రాంతాలకు పెట్టే ప్రయత్నం జరుగుతుందని అన్నారు, ఇప్పటికే ప్రజలకు పని లేక సరైన కూలీలేక ఇబ్బంది పడుతున్నారు ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వము అన్ని రకాల ధరలు పెంచుతూ మరోసారి ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 12,771 కోట్ల రూపాయలను ప్రజల నుండి వసూలు చేసుకోవడానికి మరోసారి అనుమతి ఇచ్చిందని విమర్శించారు, కరెంటు చార్జీలు పెంచమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజల అనుమతి లేనిదే స్మార్ట్ మీటర్లు బిగించమని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారు చెప్తూనే మరో పక్క కరెంటు అధికారులకు ఒత్తిడి పెంచి స్మార్ట్ మీటర్లు ఎన్ని బిగించారు, రిపోర్టు ఇవ్వాలని అనుకున్న టార్గెట్ ను త్వరగా అమలు చేయాలని ఒత్తిడి ఎందుకు పెంచుతున్నారని ప్రశ్నించారు,అదే సందరరేలో గత వైసీపీ ప్రభుత్వం అదానితో 1750 కోట్లు లంచాలు తీసుకోని చేసుకున్న ఓపందాన్ని అమలు చేస్తూన్నారు, రాష్ట్ర ప్రజల దగ్గర నుండి అనేక రకాల కరెంటు బిల్లులను పెంచుతూ, సర్చార్జీల పేరుతో అధిక డబ్బులను వసూలు చేయడం బాధాకరమన్నారు,ఇప్పటికే సామాన్య ప్రజలు పనులు దొరకక కరువుతో అల్లాడుతూ అర్ధాకలతో బ్రతుకుతుండగా, ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి సాయ సహకారాలు అందించకుండా మరియు వారు ప్రచారం చేసిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించ కుండా ప్రతి ఇంటి నుండి ఒకరిని పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తామని ఇచ్చిన మాటను పక్కనపెట్టరన్నారు, అలాగే కార్పొరేట్ లకు, బడా పెట్టుబడిదారుల ఆదాయం పెరిగే రకంగా భూమిని నీళ్లను కరెంటును బ్యాంకుల నుండి సబ్సిడీ రుణాలను వారికి అప్పజెప్పడం జరుగుతోందని,, శిరిడి సాయి ఎలక్ట్రానిక్ కంపెనీ స్మార్ట్ మీటర్లను తయారు చేస్తుండగా వాటి అవినీతి గురించి మాట్లాడిన తెలుగుదేశం ఇప్పుడు ఆ సంస్థకే 8000 ఎకరాలు భూమిని అప్పజెప్పడం ఎంత మేరకు సమంజసం అని వారు ప్రశ్నించారు, ఈ విధానాల వలన రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా నష్టపోతు బతకలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు, పేద మధ్యతరగతి ప్రజలు కార్మికులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,వారిని ఆదుకోవలసిన బాధ్యత ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేదా అని ప్రశ్నించారు, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివ ృద్ధి చేస్తామని చెప్పిన తెలుగు దేశ ప్రభుత్వం మరోసారి అమరావతికి మోడీని తీసుకొచ్చి పవన్ కళ్యాణ్ కు చాక్లెట్ ఇప్పించారని, గతంలో చెంబు నీళ్లు, పిడికెడు మట్టి ఇచ్చి పదేళ్లు మోసం చేశారని ఇప్పుడు చాక్లెట్ తో ఇంకెంతకాలం మోసం చేస్తారని వారు విమర్శించారు, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్పొరేట్ల ఆదాయం పెరిగే పద్ధతులను అవలంబించకుండా కరెంట్ బిల్లులు పెంచే విధంగా గత వైసిపి ప్రభుత్వం అదానితో చేసుకున్న సెఖి ఒప్పందాన్ని రద్దు చేసి,పాత కరెంటు మీటర్లనే కొనసాగించాలని, ఆవిధంగానే కరెంటు బిల్లులను తగ్గించాలని, సర్ చార్జీలను అదనపు చార్జీలను రద్దు చేయాలని, ఇప్పటిదాకా ప్రజల దగ్గర వసూలు చేసిన సొమ్మును తిరిగి ప్రజలకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, కార్యక్రమంలో

సిఐటియు నాయకులు మునెప్ప,నాగేష్, అయ్యావారు మదిలేటి, భూత రామాంజనేయులు, సురేష్, కొమ్ము‌రాజు, హమాలీ కార్మికులు మోహన్ రంగడు, శేఖర్, సుధాకర్, కెవిపిఎస్ నాయకులు భగవంతు, మరియు హమాలి కార్మికులు పాల్గొన్నారు

# పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తి



**21, 25వ వార్డులకు యథావిధిగా తాగునీటి సరఫరా**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దేవనగర్ సమీపంలో అదనపు రైల్వే లైన్ పనుల కారణంగా దెబ్బతిన్న మున్సిపల్ 400 ఎంఎం పైప్‌లైన్ మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన సమస్య ప్రదేశానికి వెళ్లి, మరమ్మత్తు పనులను పరిశీలించారు. అంతకన్నా ముందు 2వ వార్డులో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూళ్లు చేస్తున్న నోడల్ అధికారి, సచివాలయ కార్యదర్శుల వద్దకు వెళ్ళారు. వారితో మాట్లాడి పురోగతిపై ఆరా తీశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. దేవనగర్ సమీపంలో కెసి కెనాల్, రైల్వే లైన్ మధ్యలో మున్సిపల్ 400 ఎంఎం పైప్‌లైన్ ఉందని, సోమవారం రైల్వే లైన్ నిర్మాణ పనులు జరుగుతుండగా అకస్మాత్తుగా పైప్‌లైన్ పగిలిపోయిందన్నారు. వెంటనే పైప్‌లైన్ మరమ్మత్తు పనులను ప్రారంభించి మంగళవారం సాయంత్రానికి పూర్తి చేశామన్నారు. ఫలితంగా



21, 25 వార్డుల్లో తాగునీటి సరఫరా బుధవారం నుండి యథావిధిగా జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, డిఈఈలు గిరిరాజ్, నరేష్, ట్యాబ్ ఇంస్పెక్టర్లు రఫి, మాధవస్వామి, శానిటేషన్ ఇంస్పెక్టర్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యాశాఖ విద్యార్థి హక్కులను హరించే ఉత్తర్వులు రద్దు చేయాలి. ఎస్ఎఫ్ఐ

గూడూరు పల్లెవెలుగు ఆగస్టు 5 భారత విద్యార్థి ఫెడరేషన్ గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేఛను, ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నందున నిరసన చేయడం జరిగింది. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు ఖాజావలిలి మాట్లాడుతూ పాఠశాల విద్యా కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులు మూలంగా విద్యార్థులు తమ స్వేఛను కోల్పోతారని అన్నారు. ఇది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థులనోరు నొక్కే ప్రయత్నమేనని అర్థం అవుతుందన్నారు. ఇటువంటి వైఖరి సరైనది కాదు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారు. వారి పాత్రను గుర్తిచేసారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్తున్న విద్యాశాఖ పిటిఎం పేరుతో చేసేందేమిటి. ఎంఎల్ఎలు వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయి కదా అటువంటి సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టింది.ఈ ఉత్తర్వులు ద్వారా ప్రయివేటు, కార్పోరేటు పాఠశాలల్లో విద్యావ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు అడ్డుకొని, ప్రభుత్వం ద ృష్టికి తెచ్చిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఈ ఉత్తర్వులు ద్వారా ఇక నుండి ప్రైవేటువారి వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుంది. దీంతో వారి దోపిడీ పెంచుకునేందుకు దోహదపడతాయి. ఇది ప్రజాస్వామ్య స్వేఛను హరించే విధంగా ఉన్నందున ఉత్తర్వుల కాపీ దగ్ధం చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కావున విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి, పాఠశాలల్లో ప్రజాస్వామిక వాతావరం ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గూడూరు మండల నాయకులు వేణు,అరవింద్, మధు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## 15వ ఆర్థిక సంఘం నిధులు తక్షణమే విడుదల చేయాలి

**ఎన్నికల ముందు సర్పంచులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.**

**పంచాయతీ నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి శూన్యం.**



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 5 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్పంచ్ లందరూ విజయవాడలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం అయింది ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం నిధులు తక్షణమే గ్రామపంచాయతీ ఖాతాలలోజమ చేయాలని రిజిస్ట్రేషన్ సర్చార్జిలను విడుదల చేయాలని ఎన్నికల ముందు సర్పంచులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేయడమైనది ఈ సందరరేగా సర్పంచులు మాట్లాడుతూ గత ఏడు నెలల నుంచి దాదాపు 1150 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు నేటి వరకు జమ కాకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందన్నారు నిధులను ఇతర పథకాలకు మళ్లించడం సరైనది కాదన్నారు గ్రీన్ అంబాసిడర్ ల జీతాలు కేంద్ర ప్రభుత్వమే భరించాలన్నారు రాష్ట్ర ఐదవ ఆర్థిక సంఘం ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. గ్రామాలలో సర్పంచుల పై వేధింపులు ఆపాలన్నారు అమ్మ ఒడి తదితర సంక్షేమ పథకాలు సర్పంచులకు వర్తింప చేయాలన్నారు సర్పంచుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుదాం అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పాపారావు కార్యదర్శి క ృష? మోహన్, బిర్రు ప్రతాపరెడ్డి,శ్రీరామ్, మూర్తి, కర్నూలు జిల్లా నుండి ఆదోని మండలం పాండవగల్లు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు నారాయణపురం సర్పంచ్ భర్త పురుషోత్తం రెడ్డి మధిర సర్పంచ్ నారాయణ మరియు ఇతర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో సర్పంచులు హాజరయ్యారు ఈ ధర్నాకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సంఘీభావం తెలియజేశారు అనంతరం కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం అయినది తక్షణమే పెండింగ్లో ఉన్న నిధులు విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## మంత్రి భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాన్వి దేవేంద్రప్ప

**మంత్రి టీజీ భారత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 5 రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కు జన్మదిన సందరరేగా రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మంగళవారం ఉదయం కర్నూల్ లోని మంత్రి నివాసంలో లో చైర్మన్ దేవేంద్రప్ప కలిసి శాలువాతో సన్మానం చేసి మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి టీజీ భరత్ రాజకీయంగా ఎదిగారని గుర్తు చేశారు. అటు ముఖ్యమంత్రి కి ఇటు మంత్రి లోకేష్ కు మంచి సన్నితంగా ఉంటూ రాష్ట్రానికి సేవలందిస్తున్నారని తెలిపారు.

## కర్నూలు సర్వజన వైద్యశాల యందు మంత్రివర్యులు టీజీ భరత్ జన్మదిన వేడుకలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు సర్వజన వైద్యశాల యందు మంత్రివర్యులు టీజీ భరత్ జన్మదిన వేడుకల సందరరేగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కర్నూలులో ఉన్నటువంటి పలు ప్రైవేట్ హాస్పిటల్స్ అయినటువంటి కిమ్స్ హాస్పిటల్ - 5, ఒమేగా హాస్పిటల్ - 5, ఓల్డ్ అసోసియేషన్ వైద్యుల సంఘం - 5, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు - 5 మొత్తం 20 ట్రాలీలను కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు డొనేట్ చేయడం జరిగింది అని అన్నారు.మంత్రి వర్యులు టీ జి భరత్ మాట్లాడుతూ మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు మాకు ఇచ్చిన సందేశం ఎప్పుడు ప్రజల్లో ఉండాలి ప్రజలతో మమేకమై ఉండాలి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చి దిద్దే విధంగా మరియు వారికి సేవ చేసే విధంగా ముందుకు వెళ్ళాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు.కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆస్పత్రి మెరుగైన వైద్య సేవలకు మరియు ఆసుపత్రి అభివ ృద్ధికి నా వంతు సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్, %ణతీ. ఖ%.వెంకటేశ్వర్లు, మరియు వైద్య కళాశాల ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ , డిప్యూటీ సూపరిండెంట్, డా.శ్రీరాములు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, %×/ఛ జూ=మీ%, డా.వెంకటరమణ, డిప్యూటీ %జూ=మీ%, డా.పద్మజ, ఓల్డ్ అసోసియేషన్ సంఘం వైద్యులు, డా.గోవింద్ రెడ్డి, డా.బాలమద్దయ్య, డా.వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివ బాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

## నటి మీరా మిథున్ అరెస్టు

ఇదే కేసులో 2021 ఆగస్టులో మీరా మిథున్, ఆమె స్నేహితుడు శ్యామ్ అభిషేక్ అరెస్టు అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చి విచారణకు హాజరు కాకపోవడంతో 2022లో అరెస్ట్ వారెంట్ జారీ దళితులపై అనుచిత వ్యాఖ్యల కేసులో తమిళ నటి మీరా మిథున్ ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. మూడేళ్లుగా పరారీలో ఉన్న ఆమెను ప్రస్తుతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 11న కోర్టులో హాజరు పరచనున్నారు. వివరాల్లోకి వెళితే.. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో 2021 ఆగస్టులో మీరా మిథున్, ఆమె స్నేహితుడు శ్యామ్ అభిషేక్‌ను అరెస్టు చేశారు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చి విచారణకు హాజరు కాకపోవడంతో 2022లో అరెస్ట్ వారెంట్ జారీ అయింది.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోకుంటే మరో బషీర్బాగ్ తరహా ఉద్యమం తప్పదు

## ఆదానితో విద్యుత్ ఒప్పందాలు విరమించుకోవాలి

## విద్యుత్ ఛార్జీల పెంపును వెంటనే విరమించుకోవాలి

## - డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్



**ముద్దనూరు ఆగస్టు 5 పల్లె వెలుగు** విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగింపును ఉపసంహరించుకుంటే మరో బషీర్బాక్ తరహా ఉద్యమం తప్పదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. మంగళవారం నాడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముద్దనూరు లోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు . విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ ,సరఫరా సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు . విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను, ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర?యిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు తీవ్రమైన ఆర్థిక పెనుబారంగా మారుతుందని అంతేకాకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదం వ్యక్తం .చేశారు విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపుని ఆపకపోతే మరో బషీర్బాగ్ తరహా ఉద్యమం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ముద్దనూరు మండల నాయకులు సుదర్శన్,చరణ్ చంద్ర, అజయ్,రాము తదితరులు పాల్గొన్నారు

# రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

## ఎమ్మెల్యే బీవీ



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు05** రైతులకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గం శాసనసభ సభ్యులు బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.నందవరం మండలం హాలహర్వి గ్రామంలో స్థానిక దేశాయి చెరువు నందు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,టిడిపి నేతలతో కలిసి దేశాయి చెరువుకు జలహారతి ఇచ్చారు.అనంతరం నీటిని దిగివకు విడుదల చేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ రైతులు సంతోషమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని,కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు.ఈ ఏడాది రైతులందరూ సక్రమంగా పంటలు పండించుకోవాలని ఉద్దేశంతో సాగునీటి సరఫరాకు అధికారులు తగిన ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.పంట చివర వరకు సక్రమంగా నీరందే విధంగా చూస్తామని ఎమ్మెల్యే బీవీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో చిన్నకొత్తిలి డిసి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,టీడీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయి,టీడీపీ మండల నాయకులు రైస్ మిల్ నారాయణ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ గోపాల్,టీడీపీ మండల కన్వీనర్ మాచాపురం ఖాసీం వలి,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, గ్రామనాయకులు,కార్యకర్తలు,రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# హామీలేమో బోలెడు... ఆ హామీలన్నీ నెరవేరేదెన్నడు... ప్రజలకు చేరేదెన్నడు...





## - అమలుకు సాధ్యంకాని హామీలతో ప్రజలను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం...

## - వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, తదితర వైసీపీ నేతలు గ్రామాలలో పర్యటన...

**పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు ఆగస్టు 05 :-** వైసీపీ మంత్రాలయం నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి, యువనేత వై.ప్రదీప్ రెడ్డి ల అదేశాల మేరకు మేకడోన, నౌలేకల్ , ముచ్చిగిరి గ్రామంలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంను మండల వైసీపీ నేతలు మంగళవారం గ్రామాలలో గడప గడప పర్యటించారు... ఈ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి రీకాల్ చంద్రబాబు అనే మ్యానిఫెస్టోని ప్రజల సెల్ ఫోన్లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించి ఎన్నికలకు ముందు కూటమి పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చదివి వివరించారు... చంద్రబాబు నాయుడు సాధ్యంకాని హామీలతో ప్రజలను నట్టేట ముంచడం జరిగిందని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి హితవు చేశారు. కూటమి పార్టీ బడా నేతలు సాధ్యం కానీ హామీలేమో బోలెడు ఇచ్చారు... ఆ హామీలు నెరవేరేదెన్నడు... ప్రజలకు చేరేదెన్నడు... అని ప్రజలతో వైసీపీ నేతలు చెప్పుకొచ్చారు. అలాగే మండలంలో గాని, గ్రామాలలో గాని కూటమి నేతలు పర్యటించినప్పుడు వారి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని ( నిరుద్యోగ భృతి, 50ఏళ్లకే ఇస్తానన్న పెన్షన్, 18సంబీ దాటినా ప్రతి మహిళకు 1500రూ, ఉచిత సిలిండర్, మహిళలకు ఫ్రీ బస్సు, ఇంటి స్థలాలు) ఇవన్నీ ఎప్పుడు నెరవేరుస్తారాని నేరుగా వారినే నిలదీయండన్నారు. ప్రతి గడపకు తిరిగి 14 నెలల కూటమి పాలనలో చంద్రబాబు చేసిన మ్యానిఫెస్టోను చూపించి, ఇందులో మీకు అందినవి, రెండు మూడు పథకాలు తప్ప మిగతా పథకాల హామీలు ఇప్పటికీ అమలు నోచుకోలేదని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, పెద్దకడబురు మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి , బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవి చంద్ర రెడ్డి , జడ్పీటీసి రాజేశ్వారి జాము ముకయ్య , యువజన విభాగం తాలుకా అధ్యక్షులు నరవ రాజశేఖర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, విజయేంద్ర రెడ్డి, జిల్లా యువజన విభాగం కార్యదర్శి శివ రామి రెడ్డి, రాష్ట్ర యువజన సభ్యులు రఘురామ్, బ్రహ్మయ్య ఆచారి, పూజారి ఈరన్న, వాలంటీర్ విభాగం తాలుకా అధ్యక్షుడు జాము వీరేష్, వైసీపీ నాయకులు వాల్మీకి శాంతిమూర్తి , మొట్రూ దస్తగిరి, తలారి బాబు, ఈరన్న, ముక్కరన్న , ఆర్లప్ప, విద్యార్థి విభాగం తాలుకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్ , సోషల్ మీడియా విభాగం సభ్యులు జింక తిమ్మప్ప మరియు వివిధ అనుబంధ విబాగాల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు , ఎంపీటీసీలు మరియు మేకడోన, నౌలేకల్, ముచ్చిగిరి గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# బదిలీ పై వెళుతున్న ఆరోగ్య సిబ్బందికి ఘనంగా వీడ్కోలు వేడుకలు.



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు**-మండల కేంద్రంలోని స్థానిక ఆసుపత్రి నందు , ఆగస్టు నెల 5వ తేదీన బదిలీపై వెళ్తున్న ఆరోగ్య సిబ్బందికి సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందరరేగా బదిలీపై వెళ్తున్న ఆరోగ్య సిబ్బంది ని వైద్యాధికారి డాక్టర్ ముఖేష్ డాక్టర్ ఆంజనే యులు, సి హెచ్ ఓ రామ్మో హన్ రెడ్డి లు వారి సేవలను కొనియాడారు. మరియు ఎన్సిడి సిడి సర్వేలో స్టేటు రెండవ ర్యాంకు పొందిన రెండవ సచివాలయంఏఎన్ఎం ను అభినందిస్తూ మిగతా సిబ్బంది అదే స్పూర్తితో సేవల ను కొనసాగించాలని సూచిం చారు. బదిలీపై వెళ్లిన సిబ్బంది కి పట్టు శాలువాతో సన్మానిం చి జ్ఞాపికలనుబహుకరించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవికుమార్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు భారీ నిధులతో టేబుల్ డెస్క్ లు బహుకరణ.





**ఆత్మకూరు, 5,ఆగస్ట్ 2025, పల్లె వెలుగు,**ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కు డెస్క్ టేబుల్స్ కొరత ఉన్నదని విద్యా కమిటీ చైర్మన్ సి.హెచ్,శివకుమార్ పూర్వ విద్యార్థులుగా ప్రాథమిక విద్యస్థాయి నుండి ఉన్నత స్థాయి విద్యను అభ్యసించి వివిధరంగా లలోఆర్థికంగా, సామాజికంగా ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పటికీ ఎదిగే కొద్దిఒదిగి ఉండాలనే పెద్దల నానుడిని అవలంబిస్తూకొన్ని సంవత్సరాలు గడిచినప్పటికీ తాము చదువుకున్న పాఠశాల నుస్మరించుకుని విద్య నేర్పిన పాఠశాల ఎళీళీణం తీర్చుకోవాలని ఆత్మకూరు పట్టణ మునకు చెందిన 1990 బ్యాచ్ నకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వై,యుగంధర్ రెడ్డి , యు ఎస్ ఏ లో సాఫ్ట్ వేర్ రంగంలో రాణిస్తున్న భూషిరెడ్డి ప్రమీల అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల లో రేడియాలజిస్ట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి.సురేష్ జ్యువెలరీ వ్యాపార రంగంలో రాణిస్తున్న ఆర్.మన్సూర్ వలి సోదరులు లకు సమస్య వివరించడం జరిగింది.వెంటనే స్పందించిన పూర్వవిధ్యార్థులు దాతలుగా ప్రభుత్వ పాఠశాలకు రెండు లక్షలు రూపాయల భారీ నిధులతో విద్యార్థులకు సౌకర్యంగా విద్యను అభ్యసించే విధంగా శాశ్వత పరిష్కారం కోసం 100 డెస్క్ టేబుల్స్ బహుకరించడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి తమ పాఠశాలను మరచి పోకుండా భావితరాల భవిష్యత్ కోసం విద్యనభ్యసించే విద్యార్థులకు వారి అవసరాలుతీర్చడానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారములు అందించడానికి క ృషి చెయ్యాలని తెలిపారు. దాతలకు విద్యాకమి టీ చైర్మన్ శివకుమార్,బర్నాల్ రమేష్,సోమశేఖర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు దేవానంద్,శివప్రసాద్,సీనియర్ ఉపాధ్యాయులు నయీం, క ృత్జ్ఞతలు,అభినందనలు తెలియచేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులుయుగంధర్ రెడ్డి జన్మ దిన సందరరేగా జన్మ దిన శుభాకాంక్షలు తెలియచేశారు.

# కోర్కిశాల కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ డీఎస్పీ డిఎస్యూ నాయకులు

## నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి కలెక్టర్కు వినతి పత్రం



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 05** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కోర్కిశాల గ్రామంలో గల కస్తూర్బా బాలికల విద్యాలయంలో గత తేదీ 04-08-2025 రోజున ఉదయం పురుగులు ఉన్నటువంటి టిఫిన్ తినడం వల్ల 31 మంది బాలికలు అస్వస్థతకు గురైనారు.అదేవిందగా నేడు కస్తూర్బా విద్యాలయాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు మంద రమేష్ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు దూడపాక రాజు అలాగే ధర్మ స్టూడెంట్స్ యూనియన్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీక్రిష? సందర్శించారు నిర్లక్ష్యం వహించినటువంటి హాస్టల్ అధికారులను ప్రిన్సిపల్ను అలాగే వంట సిబ్బందిని సస్పెండ్ చేయాలని అదేవిధంగా మౌలిక సదుపాయాలు బాలికలకు అందించాలని ప్రతిరోజు వంటగదిని పరిశీలించాలని మరియు హెల్త్ క్యాంపులు ప్రతినెల నిర్వహించాలని కలెక్టర్ ను కోరినారు మరియు ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణి పునరావ ృతం కావద్దని కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చినారు

# సేవ రత్నం నేషనల్ అవార్డు ఎంపికైన కౌటం రమేష్




**భూపాలపల్లి ఆగస్టు 05 పల్లె వెలుగు ప్రతినిధి:** సేవరత్నం నేషనల్ అవార్డు 2025 సంవత్సరమునకు గాను ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషన్ అసోసియేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగంపల్లి గ్రామవాసి అయిన కౌటం రమేష్ ముదిరాజ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు.అవార్డు నేషనల్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాక ృష? అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయములో అందజేశారు.ఈ సందరరేగా నల్లా రాధాక ృష? మాట్లాడుతూ...బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు,కవులకు మరియు స్వఛరేద సంస్థలకు అవార్డులను వచ్చే నెల సెప్టెంబర్ 5న తిరుపతి లోని గంధమనేని శివయ్య మెమోరియల్ ట్రస్టు కమ్యూనిటీ హాల్ లో అందజేయనున్నట్లు తెలియజేశారు.ఈఅవార్డు లెటర్ అందజేసిన వారిలో.. తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్ , హనుమా%శీ%ట్ల విషు?, అవార్డు సెలక్షన్ కమిటీ నెంబర్ వంగ కుమార్ స్వామి,కనుకుంట్ల విజయ్ కుమార్, మల్కరీ అశోక్ బాబు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని సహించం :జిల్లా కలెక్టర్





## విద్యార్థుల అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి ఆగస్టు 05 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు.మంగళవారం మొగుళ్లపల్లి మండలం కోర్కిశాలలోని కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సోమవారం పురుగుపడిన అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు వంటవాళ్లను సస్పెండ్ చేశారు. కొత్తగా నియమితులైన వంటవాళ్లతో ముఖాముఖి మాట్లాడి మంచిగా వంట చేయాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యతకు కట్టుబడాలని, పాడైన బియ్యం,సరుకులు వినియోగించొద్దని స్పష్టం చేశారు. జిల్లాలోని 62 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వారి సమస్యలను తెలియచేయడానికి వీలుగా ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఫిర్యాదుల బాక్స్ కు తాళం వేయాలని విద్యార్థులు తమ సమస్యలను ఆ పెట్టెల్లో స్వేఛగా వ్రాసి వేయాలని,ప్రతి వారం వాటిని తెరచి సమస్యలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే విద్యా శాఖ కార్యాలయంలో 9949194492, 9000996933, 9441924901 కంట్రోల్ రూము నంబర్లు ఏర్పాటు చేయాలని ఈ నంబర్లకు నేరుగా కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. అందిన సమాచారం గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ సందరరేగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అల్పాహారంలో పురుగుపడిన ఘటనపై ఎస్ ఓ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఈఓకు సూచించారు. 8, 9, 10వ తరగతులను పరిశీలించి విద్యార్థులతో ఆహార నాణ్యత అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో పాఠాలు చదివించి వారి ప్రతిభను అభినందించారు.ఇంకా మెరుగయ్యేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.10వ తరగతి విద్యార్థిని పూజశ్రీ భవిష్యత్తులో తాను ఐపీఎస్ అధికారిని కావాలన్న ఆకాంక్షను వెల్లడించగా, కలెక్టర్ అభినందిస్తూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలని, అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని ప్రోత్సహించారు.అంతకు ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో విడివిడిగా సమావేశం నిర్వహించి మీ పిల్లలు బాగా చదుకోవాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక అధికారులు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. ప్రతి హాస్టల్ లో

విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేశామని, ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యే వరకు ఆరోగ్య శిబిరం కొనసాగాలని అన్నారు.ఆరోగ్య శిబిరం లో అత్యవసర మందులు పరిశీలించారు. ఇంటికి వెళ్లిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని వాకబు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, తహసీల్దార్ సునీతా, ఎంపిడిఓ సురేందర్ తదితరులు. పాల్గొన్నారు.





# వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం పై ప్రత్యేక దృష్టి సారించాలి :జిల్లా కలెక్టర్



జిల్లాలోని అన్ని వసతి గ ృహాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని కానారేన్స్ నుండి వసతి గ ృహాల జిల్లా అధికారులు, వసతి గ ృహాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడిఓ లు,వార్డెన్స్ తో వీడియో కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశిత మెనూ పాటించాలని తెలిపారు.వంట గదులు, సామాన్లు భద్ర పరచు గదులు, పారిశుధ్యం నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఆర్.ఓ ప్లాంట్లు పనితీరు, కూరగాయలు, మాంసం, పప్పుల సరఫరా పై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. ప్రతి మూడు రోజులకు ఒక్కసారి ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని అన్నారు.బయటి నుండి వచ్చే భోజనం ఇతర పదార్థాలు వసతి గ ృహాలల్లోకి అనుమతించకూడదని, బయటి తిను పదార్థాల వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ముగ్గురు విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో కలిపి ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు భోజనం అందించే ముందు ఫుడ్ కమిటీ సభ్యులు భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి 10 రోజులకు ఒక్కసారి గ్రామాల లోని, వసతి గ ృహాలలోని మంచి నీటి ట్యాంకులను పరిశుభ్రం చేపించాలని స్పష్టం చేశారు. వసతి గ ృహాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిసరాల్లో పిచ్చి మొక్కలు,వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గ ృహాల్లో సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక ద ృష్టి సారించిందని ఏదేని సంఘటన జరిగితే జిల్లాకు చెడు పేరు వచ్చే అవకాశం ఉందని అన్నారు.ప్రత్యేక అధికారులు వసతి గ ృహాలను దత్తతు తీసుకున్నట్లు ప్రతి విషయాన్ని నిశితంగా



గమనించాలని, వాళ్ళు మన పిల్లలు అనుకుని సౌకర్యాలు.పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు ఉంటే తక్షణమే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.గూగుల్ ఫామ్ లో గుర్తించిన సమస్యలపై నమోదు చేయాలని అన్నారు. రాత్రి వేళల్లో సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల ఆరోగ్య ద ృష్ట్యా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షణ చేయాలని తెలిపారు.ఆర్ ఓ వాటర్ ప్లాంట్లను తనికి చేయాలని సూచించారు. ప్రత్యేక అధికారుల పరిశీలనను జిల్లా కేంద్రం నుండి మానిటరింగ్ చేయడం జరుగుతుందని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి :జిల్లా కలెక్టర్





## భూభారతి దరఖాస్తుల పరిశలశీలనపై తహసీల్దార్లతో వీడియో కానారేన్స్

**భూపాలపల్లి ఆగస్టు 05 పల్లె వెలుగు ప్రతినిధి:** భూభారతి దరఖాస్తులు విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని కానారేన్స్ హాల్ నుండి భూభారతి దరఖాస్తుల పరిశలశీలనపై తహసీల్దార్లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు.ఈ కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పరిశీలించిన భూ భారతి దరఖాస్తులను భూ భారతి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అప్లోడ్ చేసిన దరఖాస్తుల వివరాల నివేదిక అందజేయాలని ఆదేశించారు.పరిశీలించిన దరఖాస్తుల వివరాలను భూ భారతి పోర్టల్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందనీ కాబట్టి ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని సూచించారు.ప్రతి సోమవారం భూ భారతి దరఖాస్తు లపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రతి దరఖాస్తులును క్షుణ?ంగా పరిశీలించి పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం ప్రకారం నిర్దేశిత సమయానికి పూర్తి చేయని తహసీల్దార్లు పై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లకు వచ్చేవే వాన

## ఆత్మకూరులో వర్షం... రైతుల హర్షం
## అన్నదాతకు భారీ ఊరట



**ఆత్మకూరు పల్లె వెలుగు న్యూస్ఆగస్టు 5** ఈ ఖరీఫ్ వ్యవసాయ సీజన్ లో వర్షాలు ముందస్తుగా మురిపించాయి అన్నదాతలు ఒకసారిగా వ్యవసాయ పనులను ముందస్తుగా ప్రారంభించారు అయితే ఒకవైపు ఎళీళీతుపవనాలు మరోవైపు సాధారణ వర్షాలు ముఖం చాటేసాయి దీంతో అన్నదాతలు ఆకాశం వైపు వర్షం కోసం కన్నులు కాయలు కాసేలా ఎదురుచూసి ఈసారి కూడా నష్టం తప్పదని నిర?యానికి వచ్చారు. అయితే మంగళవారం రాత్రి నంద్యాల జిల్లా ఆత్మకూరు వ్యవసాయ సబ్ డివిజన్, శ్రీశైలం నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో ఉరుములు, మెరుపులతో వరునుడు అన్నదాతను పలకరించాడు ఏకధాటిగా కురిసిన వర్షంతో పుడమి తల్లి పులకరించిపోయింది. ఒకవైపు అధిక ఉషో?గ్రతలు మరోవైపు గాలులతో భారీ ఈదురు గాలిలతో భూమిలో తేమశాతం తగ్గిపోయి పంటలు వాడు దశకు చేరడంతో అన్నదాత కంటనీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు నియోజకవర్గాల్లో ఈసారి మొక్కజొన్న పంటను అధిక విస్తీర?ంలో సాగు చేశారు. వర్షాలు లేక 30% శాంతం మొక్కజొన్న పంటను దున్నివేశారు మిగతా 30% శాంతం పంటలు సాగుచేసిన రైతులు దేవుడిపై భారం వేసి తమ తలరాత ఎలావుంటే అలా జరుగుతుందనే నిస్రృవలో పడిపోయారు ఈ క్రమంలో ఉన్నట్లుండి ఒకసారి గా భారీ వర్షం కురవడంతో రైతులకు ఊరట కలిగి సాగుకు పెట్టుబడులలో వడ్డీలైనా చెల్లించేటందుకు ఈ వర్షం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. రోజుకు ఎకరాకు సాగునీటిని మోటర్లు ఆయిల్ ఇంజన్లను బాడుగకు తెచ్చుకొని సన్న, చిన్న కార్ రైతులు కష్టపడుతున్నారు రోజుకు కనీసం 30 వేల రూపాయలకు పైగా ఖర్చు అయ్యే పరిస్థితులలో ఈ భారీ వర్షం అన్నదాతలకు భారీ ఊరట లభించిందని రైతులు వర్షం వ్యక్తం చేస్తున్నారు... ఇది ఇలా ఉంటే కరుణ ఒకవైపు వరుణుడి కరణ, రైతు కష్టం కలసివచ్చిన ప్రభుత్వం అందించే ఎరుగుల కొరత రైతులను వేధిస్తుంది అవసరమైన ఎరువులు ప్రభుత్వ శాఖల నుండి రైతులకు అందించాల్సి ఉండగా ప్రైవేట్ ఎరువుల దుకాణ యజమానులు వ్యవసాయ శాఖలోని పలువురు అధికారులు కుమ్మక్కై వచ్చిన ఎరువులు వచ్చినట్లు బ్లాక్ మార్కెట్లకు తరలించి జేబులు నింపుకుంటున్నారు మరోవైపు నియోజకవర్గస్థాయి నాయకులనుండి గ్రామాలలో గల్లి లీడర్ల వరకు సందట్లో సడే మియా అన్న చందాన అటు అధికారులను, ఇటు ఎరువుల దుకాణాల యజమానులను బెదిరించి మామూళ్లను కొల్లగొట్టుకొని పోతున్నారని సన్న చిన్న కారు రైతులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉండి రాళ్ల సీమ కాదు రతనాలసీమగా మారుస్తామని అన్నదాతలను మధ్యపెడుతూ ఉంటే రైతులకు చేరాల్సిన ఎరువులను సదరు అధికార పార్టీ నాయకులే కుమ్మక్కై దేశానికి పట్టడన్నం పెట్టే రైతులను ఎవరు ఆదుకుంటారని బాధిత రైతులు వాపోతున్నారు.



## టు వీలర్ ఫోర్ వీలర్ కు స్పీడు తగ్గించాలని డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఎస్సై ఎం కేశవ్



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 5** వాహనదారులు భద్రత పాటించాలని ఎస్సై కేశవ్ మాట్లాడుతూ నందవరం గ్రామంలో వాహనదారులకు బండి నెంబర్లు లేని వాటికి సీల్ చేస్తామని వారు తెలిపారు స్కూలు సమయంలో విద్యార్థులు రోడ్ల పైన వెళ్లేటప్పుడు జాగ్రత్తగా నడపవాలని వాహనదారులకు హెచ్చరించారు దొంగ బైకులు ఎవరైనా నడిపితే వారి పైన కేసు నమోదు చేస్తా వారు అన్నారు

## నూతన ప్రెస్ కమిటీ అధ్యక్షులు ఎద్దుల గోవిందు

**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 5** నందవరం మండలంలో అధ్యక్షుడు ఎద్దుల గోవిందు ఎన్నుకున్నారు విలేకరుల సమావేశంలో నిర?యం తీసుకున్న డి విశ్వనాథ్ ఉపాధ్యక్షులుగా కుమార్ కార్యదర్శి హనుమంతు ఉప కార్యదర్శిగా భీమన్న కోశాధికారి ఎంపికయ్యారు మండలంలోని జర్నలిస్టులు ఐక్యత కోసమే కమిటీ ఏర్పాటు చేసినట్లు సీనియర్ విలేఖరి ఉరుకుంద చెప్పారు అధ్యక్షులు గోవిందు మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్నందుకు మండలంలోని విలేకరులందరికి ఏదైనా సమస్య వచ్చినా ముందుండి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వారి సమస్య ముందుండి మేము పోరాడుతారని వారి వెంట ఉంటారని వారు తెలిపారు



# బిజెపిలో కి బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యేలు?

## ఇప్పటికే బిఎల్ సంతోష్ ను కలిసిన పలువురు లీడర్లు

**నాగర్ కర్నూల్ పల్లె వెలుగు దినపత్రిక:** టిఆర్ఎస్ లో మళ్ళీ రాజీనామాల పర్వం మొదలైంది గత అసెంబ్లీ లోక్సభ ఎన్నికల్లో పార్టీ ఓటమిపాలయ్యాక పదిమంది ఎమ్మెల్యేలు కారు దిగి కాంగ్రెస్లో చేరిన విషయం తెలిసిందే తాజాగా కాలేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఆ పార్టీ అధినేత కేసీఆర్ను దోషిగా నిలబెట్టిన తరుణంలో టిఆర్ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీకి రాజీనామా చేయడం కలకలం రేపింది బాలరాజు సోమవారం బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు ఈ మేరకు ఆయన పార్టీ అధినేత కేసిఆర్ కు లేక పంపించారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలు కూడా గువ్వల బాటలోనే రాజీనామాకు సిద్ధం అవుతున్నట్టు తెలిసింది ఇప్పటికే పలువురు నేతలు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణతో టచ్ లో ఉన్నట్టు సమాచారం ఈ క్రమంలోనే ఇద్దరు బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఇటీవల బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బి ఎల్ సంతోష్ ను కలిసినట్లు తెలిసింది అయితే ఇది ఒక గువ్వలతోనే ఆగిపోతుందని ఉమ్మడి మహబూబ్నగర్ మెదక్ రంగారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 10 నుంచి 12 మంది మాజీ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్కు రాజీనామా చేసి బిజెపిలో చేరుతారని ప్రచారం జోరుగా సాగుతోంది కాగా వీరి చేరికలను బిజెపి రాష్ట్ర నేతల కొందరు వ్యతిరేకిస్తున్నట్టు తెలిసింది టిఆర్ఎస్ నుంచి వస్తున్న వారిలో చాలామంది పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఫోన్ టాపింగ్ ఎమ్మెల్యే కొనుగోలు కేసులో ఇరుక్కున్నారని అలాంటి నేతలను పార్టీలోకి ఎలా రాణిస్తారు అని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.

**బి ఆర్ ఎస్ లో నెలకొన్న పరిస్థితులే కారణమా?** అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లకే పరిమితమైన బి ఆర్ ఎస్ పార్లమెంట్ ఎన్నికలలో ఒక్క సీటు గెలవలేకపోయింది దీంతో సుమారు 10 మంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కారు దిగి కాంగ్రెస్లోకి వచ్చారు మరో 10 నుంచి 15 మంది ఎమ్మెల్యేలు వస్తారని ప్రచారం జరిగిన పలు కారణాల వల్ల ఆగిపోయారు గత సరకార హయాంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలు కాళేశ్వరం అవకతవకతో పాటు ఫోన్ ట్రైపింగ్ గొర్రెల స్కీము ఫార్ములా ఈ రేసింగ్ తదితర స్కాములు అక్రమాలపై కాంగ్రెస్ సర్కారు ఎంక్వయిరీ చేసింది కాగా ఆయా కేసుల్లో టిఆర్ఎస్ ముఖ్య తలంతా అడ్డంగా ఇరుక్కున్నారు కమిషనర్ అయితే కాళేశ్వరం ఏలూరు అక్రమాలకు మాజీ సీఎం కేసీఆర్ని బాధ్యుడిగా చేసింది దీనికి తోడు కేసీఆర్ కుటుంబంలో గొడవలు కేటీఆర్ ఒంటెద్దు పోకడలపై పార్టీలో తీవ్ర చర్చ జరుగుతుంది వీటిని చక్కదిద్ది ప్రభుత్వంపై అసెంబ్లీ నివేదికగా పోరాడిన కేసీఆర్ ఫామ్ హౌస్కే పరిమితమయ్యారు పార్టీలోని ఈ పరిస్థితులు నేతలను కలవర పెడుతున్నాయి ఇప్పటికే చాలామంది పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్టు ఈ కార్యక్రమంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి ఈ నేపథ్యంలో బిజెపి నుంచి తెలుపు వస్తుండటంతో చాలామంది టిఆర్ఎస్ నేతలు కమలం వైపు చూస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు ఈ నెలలో రెండవ తేదీనే కెసిఆర్ కు గువ్వల లేక గువ్వల బాలరాజు టిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఈనెల రెండవ తేదీని కేసీఆర్ కు లేఖను పంపించారు తాజాగా అది బయటకు వచ్చింది రెండు దశాబ్దాలుగా బిఆర్ఎస్ లో ఉన్న తాను ఎంతో నేర్చుకుని రాజకీయంగా ఎదగడంతో పాటు ప్రజలకు చైత నైనా సేవ చేశానని లేఖలో పేర్కొన్నారు కింది స్థాయి నుంచి వచ్చిన తనపై ఎంతో నమ్మకం ఉంచి కీలకమైన బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు తనకు గుర్తింపు గౌరవాన్ని ఇచ్చిన బిఆర్ఎస్ వీడడం బాధగా ఉన్నప్పటికీ తప్పడం లేదన్నారు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి జిల్లా అధ్యక్ష పదవికి చేసిన రాజీనామాను ఆమోదించాలని కోరారు కాగా అచ్చంపేట నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గువ్వల బాలరాజు ప్రభుత్వవిపుగా జిల్లా పార్టీ అధ్యక్షులు పనిచేశారు 2009 లో నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయాను




# మొగుళ్ళపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 05** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లికలెక్టర్ రాహుల్ శర్మ మొగుళ్ళ పల్లి మండలంలోని వ్యవసాయ సహకార సంఘం ఎరువుల దుకాణాన్నిఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ఎవరూ అధైర్య పడద్దని రైతులకు కావలసిన ఎరువుల సరిపడా యూరియా అందుబాటులో ఉంటాయని తెలియజేశారు ఇతనికి



కార్యక్రమంలో %ణూూ% బాబురావు , %ూణూూ% రమేష్ , %పీూూ% సురేందర్ రెడ్డి,%వీ=ూ% సునీత, , సొసైటీ %జజుూ% అప్పం సాగర్ , రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వైఫల్యంతో బీఆర్ఎస్ లో చేరికలు

## రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలు మోసపోయారు.

## కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్




**పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణలో అధికారం చేజించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు, దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. మంగళవారం, కడ్తాల్ మండల కేంద్రంలో దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నాయకులకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారి పేర్లు గుర్క శ్రీకాంత్ యాదవ్ బాలక ృష? మధు మహేష్ గణేష్ లింగం సురేష్ రమేష్ మహేష్ రేవల్లి మల్లేష్ రేవల్లి మధు శ్రీరాములు వంశీ శ్రీకాంత్ ధనంజయ్ ఆంజనేయులు నాగరాజు మహేష్ ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ అధికారం దక్కించుకోవడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ తో పబ్బం గడుపుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పథకాలను తుంగలో తొక్కేసిందని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణను అభివ ృద్ధి చేసిన తీరుపట్ల ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరడం చూస్తుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించినట్లే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి క ృష?య్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామక ృష? ప్రవీణ్ కుమార్ నాయకులు సుదర్శన్ రెడ్డి శ్రీశైలం యాదవ్ శివ యాదవ్ నరసింహ జైపాల్ రెడ్డి రమేష్ రాములు వెంకటేష్ శ్రీకాంత్ చరణ్ బిక్షపతి మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ కు బిగ్ షాక్

## పార్టీకి గువ్వల బాలరాజు గుడ్ బై

## ఈనెల తొమ్మిదిన బిజెపిలో చేర నున్న మాజీ ఎమ్మెల్యే

## త్వరలో మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కూడా

**అచ్చంపేట: పల్లె వెలుగు దినపత్రిక** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో టిఆర్ఎస్ కు మరో పారి షాప్ తగిలింది ఆ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు ఈ మేరకు తన రాజీనామా లేఖను టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు పంపారు పార్టీపై అసంత ృప్తితో రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు అయితే 2014. 2018 లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అచ్చంపేట నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు మొదటి నుండి దూకుడు స్వభావమున్న గువ్వల బాలరాజు మొయినాబాద్ ఫామ్ హౌస్ వ్యవహారంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే గత కొన్ని నెలలుగా పార్టీ



కార్యక్రమాలలో నామమాత్రంగా పాల్గొంటూ వచ్చిన ఆయన అధిష్టానంతోనూ అంటి ముట్టినట్లుగా ఉంటున్నారు కొన్ని రోజులుగా బిజెపి నేతలతో టచ్ లో ఉన్న బాలరాజు ఈనెల 9వ తేదీన కమలం గూటికి చేరుతున్నారు కాగా బాలరాజుతోపాటుగా ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు రాజీనామా చేసే అవకాశం ఉందని తెలుస్తుంది.

**బిజెపిలో విలీనానికి ముందే చేరిపోతా... ఆడియో వైరల్** బి ఆర్ ఎస్ కు రాజీనామా అనంతరం ఓ కార్యా కర్తతో ఫోన్లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు సంబంధించిన ఓ వీడియో వైరల్ అవుతున్నది టిఆర్ఎస్ ని బిజెపిలో విలీనం చేయాలని చూస్తున్నారు.. వీళ్ళ కంటే ముందే బిజెపిలో చేరిపోతా అని అన్నారు

# ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి...



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 (పల్లె వెలుగు న్యూస్)** శాంతియుతంగా ధర్నా చేస్తున్న టీచర్లకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి. సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునర్దించాలని ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని పాఠశాల ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కై ధర్నా చేస్తుండగా వారి మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భేగా బడే నాగ జ్యోతి. మాట్లాడుతూ జీవో నెంబర్ 25 ను సవరించాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలని, సబ్జెక్టు వర్క్ లోడు అనుగుణంగా టీచర్ పోస్టులకు కేటాయించాలని ఆమె కోరారు, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ను తక్షణమే విడుదల చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు,

జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానాలకు బదిలీ చేయాలని, అర్హత లేని ఆరోపణలున్న డిఈఓ లను తొలగించాలని, దీరేకాలంగా ఒకే జిల్లాలో ఉన్న వారిని కూడా బదులు చేయాలని ఆమె కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులను పట్టించుకునే పాపాన పోలేదని ఆమె పేర్కొన్నారు, ప్రభుత్వం ఎన్నికల సందర్భేగా ఇచ్చిన హామీలకైన కనీసం అమలు చేయాలని కోరిన కూడా పట్టించుకోవడం ఉపాధ్యాయులు ఆవేదన పొందుతున్నారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, పోరిక గోవింద్ నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, పోరిక విజయ్ రామ్ నాయక్, చెన్న విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న అండలమ్మ కు అండగా నిలిచిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**తలకొండపల్లి ఆగస్ట్05 పల్లె వెలుగు దినపత్రిక:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన కొద్ది రోజులుగా అండాలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న అండాలమ్మకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తము తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 5000 రూపాయలు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడీ 5000 రూపాయలు అండాలమ్మ భర్త అంజయ్యకు కొడుకు సందీప్ కు హైదరాబాద్ లో ఉప్పల వెంకటేష్ అన్న నివాసంలో 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ఓరుగంటి వెంకటరెడ్డి వంశీ మాజీ వార్డ్ మెంబర్ సభ్యుడు మహేష్ విజయ్ కార్తీక్ సందీప్ పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** మంగళవారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెల్లంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు పెద్ద మోని మల్లేష్ కి 33000 /- , నరోజి ప్రవీణ్ చారి కి 40000/- మంజూరు కావడంతో ఆ చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, చెల్లంపల్లి మాజీ సర్పంచ్ నాయిని నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ కానం గణేష్ గౌడ్, చెల్లంపల్లి గ్రామ అధ్యక్షుడు గోసుల తిరుపతిరెడ్డి, పెద్దమని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి బూత్ స్థాయిలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**అచ్చంపేట ఆగస్టు 05 పల్లె వెలుగు దినపత్రిక:** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రతి ఇంటికీ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బొమ్మనపల్లి గ్రామంలో బీజేపీ అచ్చంపేట మండల అధ్యక్షురాలు - కాట్రావత్ జ్యోతి గారి ఆధ్వర్యంలో



ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వం లో సాగుతున్న అభివ ృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అచ్చంపేట మాజీ మండల అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు గారు ముఖ్య అతిథి గా హాజరయ్యారు . ఉపాధ్యక్షులు పంగ బాలస్వామి గారు గ్రామ సభ్యులు మల్లాజీ, భగవంతు,కోటేష్ ఆంజనేయులు,మహేష్, నరేష్,లింగస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ







**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ఆగష్టు 5** : కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎస్ వి యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజ్ తెలిపారు. బీకాం ( సిఏ) లో ఎస్ హరీష్ ,9.35 పాయింట్స్, ఎస్ ప్రియాంక 9.05 పాయింట్స్, భావన 9.05 పాయింట్స్, బీఎస్సీ నందు పూరి?మ 8.45 పాయింట్స్, బీబీఏలో సింధు 8.40 పాయింట్స్, బీఎస్సీ కెమిస్ట్రీలో ఎం పళని, ఉత్తమ పరీక్ష ఫలితాలు కనబరిచిన విద్యార్థులను చైర్ పర్సన్ శాంత నాగరాజ్, వైస్ చైర్మన్ సాగర్ రాజ్, సుధారాణి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారం తో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత

## కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ

**వెల్దండ ఆగస్టు05 పల్లె వెలుగు దినపత్రిక** పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాగుల చంద్రశేఖర్ %ూ/ూ% జంగయ్య, కు %జవీ=ఖీ% కింద మంజూరు అయిన 60,000/- అరవైవేల రూపాయలా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో లక్ష్మారెడ్డి ,మాడ్గుల వెంకటయ్య,శివధనుసు,సైదులు, కాటిక



రాములు, కొప్పు క ృష?య్య, కాగుల మల్లేష్, ఆనందం,విజేందర్ రెడ్డి, పాపయ్య,కాగుల అంజి, అనిల్, సుధాకర్,అజార్, మహేష్, ప్రశాంత్, అరుణ్,బన్నీ తదితరులు పాల్గొన్నారులి..!

## వేరుశనగలు వ్యాపారి ఆత్మహత్య



**ప్రొద్దుటూరు ఆగస్టు 5 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు పట్టణంలోని వై ఎం ఆర్ కాలనికి చెందిన వేరుశెనగల వ్యాపారి ఓబుల్ రెడ్డి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు పురుగుల మందు త్రాగి ఆత్మహత్య కు పాల్పడ్డ ఓబుల్ రెడ్డి తనను అప్పుల కట్టమని ఒత్తిడి చేసినట్లు చేతి పై పెన్నుతో రాసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు ఉటా ఉటిన హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఓబుల్ రెడ్డి.

## వినూత్న అగ్రిటెక్ వారి జీవన్ గోల్డ్ వాడండి అధిక లాభలు సాధించండ

### జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ కే. కిరణ్ కుమార్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 5** రైతులకు వివరించారు పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా, యెమ్మిగనూరు మండలంలోని బన వాసి, పరమానదొడ్డి గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శశిధర్ జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు %సూావీ% లింగన్న, %యూ% సోమన్న, %ఖీూ% శేఖర్ %ఖ% కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## గంగ పేరూరు గ్రామపంచాయతీలో వైయస్సార్సీపి ముమ్మరంగా ఉప ఎన్నికల ప్రచారం



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ఆగస్టు 5** ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు గ్రామపంచాయతీ నందు వైయస్ఆర్‌సీపీ జడ్పిటిసి అభ్యర్థి సుబ్బారెడ్డికి మద్దతుగా కూండ్ల ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వైయస్ఆర్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, రెడ్డెప్ప గారి రమేష్ రెడ్డి ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలల కావస్తున్నప్పటికీ ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదని ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ఈ ఉప ఎన్నికల పోటీ చేస్తున్న ఇరగం రెడ్డి సుబ్బారెడ్డికి ఓటు వేసి ఈ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఫ్రీ బస్సు, రైతులకు ఎరువులు దొరక్క ఇక్కట్లు అనేక అబద్దపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, జడ్పిటిసి అభ్యర్థి సుబ్బారెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు కూండ్ల ఓబుల్ రెడ్డి, మండల అధ్యక్షులు శివారెడ్డి, రామ సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, దశరథ రామిరెడ్డి, మేడ నందకిషోర్ రెడ్డి, నాగార్జున రాజు, దొగ్గల మధుసూదన్ రెడ్డి,మురళి, శివ నారాయణ, .స్థానిక సర్పంచ్, వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణరెడ్డి, మల్లీ రెడ్డి, తదితరులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కొత్తపేట అభివృద్ధికి సహకరిస్తాం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ఆగస్టు 5 కుప్పం** : కుప్పం కొత్తపేట అభివృద్ధికై 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, యూనిట్ ఇంచార్జి ముఖేష్ ల ఆధ్వర్యంలో స్థానిక పెద్దపల్లి గంగమాంబ దేవాలయం నందు చర్చ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టీటీడీ పాలకమండలి సభ్యులు శాంతారామ్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా కుప్పం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే పలు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను, సుందరీకరణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కొత్తపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కొత్తపేటలో ప్రధాన రహదారి అయిన నేతాజీ రోడ్డు, పెద్దపల్లి గంగమాంబ దేవాలయ వీధులను విస్తరింప చేయదానికి నిర?యించినట్లు తెలిపారు. రోడ్డ విస్తరణకు స్థానిక దుకాణదారులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ విషయమై స్పందించిన కొత్తపేట వాసులు ముందుగా కొత్తపేట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి ఆదేశానుసారం కొత్తపేట అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం కు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రాంత పరిధిలో రోడ్ల విస్తరణకు తమ నివాస గృహాలను, వ్యాపార కేంద్రాలను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ, కొత్తపేట అభివృద్ధికి చేపట్టబోయే ఎలాంటి కార్యక్రమాలకైనా తాము పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, పట్టణ టీడీపీ అధ్యక్షులు రాజకుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, టి ఎన్ ఎస్ ఎఫ్ మునియప్ప, 11వ క్లస్టర్ కో ఇన్చార్జి తిరుమగళ్, యూనిట్ ఇంచార్జి డి కె పల్లి మణి, కొత్తపేట వాసు, తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## నిత్యపూజస్వామి కోనలో తాత్కాలిక షాపు దక్కించుకున్న విజయ భాస్కర్

**సిద్ధవటం పల్లె వెలుగు ఆగస్టు 05** లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానము నందు 01-09-2025 నుండి 31-08-2026 వ తేది వరకు కొండ పై తాత్కాలిక షాపును(లడ్డు విక్రయం కొరకు ) పెట్టుకోవడానికి హక్కును పొందటానికి మంగళవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఉ11 గంటలకు సిద్ధవటంలోని శ్రీ రంగనాధస్వామి ఆలయంలో వేలంపాట నిర్వహించగా సిద్ధవటం గ్రామానికి విజయ భాస్కర్(కర్నా) 1లక్ష 43 వేల రూపాయలకు దక్కించుకున్నారని ఆలయ ఇన్చార్జ్ ఈవో శ్రీధర్ తెలిపారు. వేలంపాటలో పాల్గొను పాట దారుడు ధరావత్తు క్రింద రూ.25,000/-లు డిపాజిట్టు చెల్లించి పాటలో పాల్గొన్నారు. ఈ వేలంపాట కు ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా అందులో విజయ భాస్కర్ హెచ్చు పాటదారునిగా నిలిచి 1,43,000 రూపాయలకు వేలం దక్కించుకున్నారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్దన్,ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

## 5 లక్షల 10 వేలు పలికిన తలనీలాల వేలంపాట

**సిద్ధవటం పల్లె వెలుగు ఆగస్టు 5** నిత్యపూజస్వామి కోనలో భక్తులు సమర్పించు తలనీలాల ప్రోగు హక్కు కొరకు మంగళవారం ఆలయ ఇన్చార్జ్ ఈవో శ్రీధర్, దేవాదాయ శాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్దన్ ల ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు.01 సెప్టెంబర్ 25 నుండి 31 ఆగస్టు 26 తేది వరకు విడిదినాలు (కార్తీకమాసం-2025 మరియుమహాశివరాత్రి- 2026 మూడు రోజులు మినహాయించి) తలనీలాలకు ప్రోగు హక్కు కొరకు వేలంపాట నిర్వహించారు. సిద్ధవటంలోని శ్రీ రంగనాధస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాటకు జిల్లా లోని పలు ప్రాంతాల నుంచి వేలంపాటదారులు పాల్గొనగా అందులో కమలాపురం కు చెందిన నాగయ్య 5.10 లక్షల రూపాయలు హెచ్చు పాట పాడి దక్కించుకున్నారని ఆలయ ఈవో శ్రీధర్ తెలిపారు. గత ఏడాది తలనీలాల వేలంపాట ద్వారా 2,82,000 రాగా ఈ ఏడాది 5,10,000 పలికింది. దీంతో ఈసారి 2,28,000 అదనపు ఆదాయం ఆలయానికి రావడంతో అధికారులు,భక్తులు,స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## నిత్యపూజ స్వామి కోనకు బస్సు సౌకర్యం కల్పించండి ఆలయ మాజీ ఛైర్మన్ బండి మునిరెడ్డి

**సిద్ధవటం పల్లె వెలుగు ఆగస్టు 05** జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నిత్య పూజయ్య స్వామి కోనకు బస్సు సౌకర్యం కల్పించాలని నిత్య పూజయ్య స్వామి కోన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బండి మునిరెడ్డి దేవాదాయ శాఖ అధికారులను కోరారు.మంగళవారం సిద్ధవటంలోని శ్రీ రంగనాధస్వామి ఆలయంలో తలనీలాల ప్రోగు హక్కు కొరకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ సందరరేగా అక్కడికి విచ్చేసిన మునిరెడ్డి మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నిత్యపూజ స్వామి కోనకు భక్తులు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని తెలిపారు. భక్తులు కోనకు వెళ్ళడానికి ఆర్టీసీ బస్సు లేక పోవడంతో ప్రయివేట్ వాహనాల్లో వెళ్లాల్సి వస్తోందని వారు అధిక చార్జీలు వసూలు చేసి భక్తుల నడ్డి విరుస్తున్నారని తెలిపారు.దేవాదాయ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా ఆలయ ఇన్చార్జ్ ఈవో శ్రీధర్ స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## హజ్ - 2025 కు విజయవాడను ఎన్నుకున్న యాత్రికులకు రూ.72 లక్షలు మంజూరు

**-ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం**

**-2026 హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**

**-విజయవాడ నుండి వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం**

**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి . ఆగస్ట్ 05 .పల్లె వెలుగు):** హజ్- 2025 కు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను మొదటి ప్రాధాన్యతా కేంద్రంగా ఎన్నుకుని, తరువాత తక్కువ యాత్రికుల కారణంగా విజయవాడనుండి విమాన సర్వీసు రద్దు కాగా హైదరాబాద్ నుండి హజ్ యాత్రను పూర్తి చేసుకొని వచ్చిన యాత్రికులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. హజ్ యాత్రికులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గతేడాది ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ఎన్నుకున్న 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున ఇచ్చిన హామీ మేరకు రూ.72 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం మంజూరు చేసింది. 2026 హజ్ కి వెళ్లే వారికి కూడా విజయవాడ నుండి హజ్ కి వెళ్తే రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. హజ్ కు వెళ్లే వారు ఈనెల 7వ తేదీలోగా తమ దరఖాస్తులను ఆన్లైన్లో పూరించుకోవాలని, విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఎంచుకోవాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఎంబార్కేషన్ సెంటర్ మార్పు చేసుకొని విజయవాడ ను ఎంచుకోవాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని హజ్ యాత్రికులను మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

## ఘనంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు.



**కేసముద్రం, ఆగస్టు 05పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఆయూబ్ ఖాన్, బానోత్ వీరన్న, ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న తదితర నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా మార్కెట్ చైర్మన్ మరిన్ని పదవులు పొంది ప్రజా సేవ చేసేలా ఆరోగ్యంగా ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో దన్నసరి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్, తరాల సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్, ఎండీ నవాజ్ అహ్మద్, కమల్, మాజీ ఉప సర్పంచ్ రఫీ, మాజీ వార్డు మెంబర్ బాలు, ఎలేందర్, రాజేష్, పిల్లి రమేష్, బోడ విక్కి, శ్రీనివాస్, జల్లంపల్లి శ్రీనివాస్, ఎండీ అలీమ్, సేవల్, భదవత్ శంకర్, ఆంగోత్ బాల, బాధ్య నాయక్, ఉప్పునూతల శ్రీను, కోదండ పాణి, కళాధర్, ఎండీ సమీర్, కాట్రేవుల హరికృష?, రాకేష్, అఖిల్, సంతోష్, చందు, చంటి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ.



**కేసముద్రం, ఆగస్టు 05 పల్లె వెలుగు:** కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లెలో క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్ సహకారంతో జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి సమక్షంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పాదరక్షలు, చేతి గ్లౌజులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఫాస్ట్ జోనల్ చైర్మన్ ఎర్నం శ్రీరాములు, సభ్యులు డాక్టర్ మోహన్ నాయక్, రాపోల్ శ్రీనివాస్, రుద్ర శ్రీకాంత్, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మడిపెద్ది వెంకటేష్, మామిడి సోమయ్య, గ్రామ సచివాలయ సెక్రటరీ వాణి, గ్రామ పంచాయతీ సిబ్బంది అఖిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో ఆగస్టు 8న సామూహిక వరలక్ష్మీ వ్రతం



**మహానంది ఆగస్టు 05 పల్లె వెలుగు-** మహానంది క్షేత్రంలో ఆగస్టు 8వ తేదీన శ్రావణ 3 వ శుక్రవారం సందరరేగా వరలక్ష్మీ వ్రతం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి,వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.వారు మాట్లాడుతూ సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొను మహిళలకు అవసరమైన పూజా సామాగ్రి ప్రసాదములు మొదలగు అన్నియు దేవస్థానము నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు.వరలక్ష్మి వ్రత అనంతరము వాయన,తాంబూలాదులు ఇచ్చి భోజనాధికములు ఏర్పాటు చేశామన్నారు.కావున మహిళలు వందలాదిగా తరలివచ్చి మహాప్రభావమైన ఈ సామూహిక వరలక్ష్మి వ్రతములో పాల్గొని తరించ గలరన్నారు.ఈ సామూహిక వరలక్ష్మీవ్రతమునకు నంద్యాల ఏజీఎన్ వెలరీస్ యజమానులు అవ్వారు గౌరీనాథ్ ,సరస్వతి దంపతులు సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఇన్చార్జి ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు లోనుకాకుడదు. - ఎస్సై జయ శేఖర్



**కొత్తపల్లి-** విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉండాలని ఎస్ఐ జయశేఖర్ సూచించారు. మంగళవారం స్థానిక రాజరాజేశ్వరి హైస్కూల్ నందు కరస్పాండెంట్ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాల పట్ల శ్రద్ధ చూపాలన్నారు. డ్రగ్స్, గంజాయి, చుట్ట, బీడీ, సిగరేట్, గుట్కా, ఖైనీ, పాన్పారక్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. చెడు విసనాల వల్ల జీవితం శూన్యం అవుతాయన్నారు. విద్యార్థులు ర్యాగింగ్కు కూడా దూరంగా ఉండాలని చెప్పారు. ఆడపిల్లలపై రోజురోజుకు అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ఆడ పిల్లలు ఇతరులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆడపిల్లలు మన చుట్టూ ఎక్కడైనా బాల్యవివాహలు జరిగితే 100 కు ఫోన్చేసి బాలికల జీవితాలను కాపాడాలన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేఖంగా సిపిఐ నిరసన విద్యుత్ ఏఇ కు వినతి పత్రం




**బనగానపల్లె ఆగష్టు 5 పల్లె వెలుగు** ప్రభుత్వం విద్యుత్ వినియెగదారుల ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడం ట్రూ అప్, అదనపు ఛార్జీలను పెంచాలనే నిర?యాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనీ మంగళవారం కోవెలకుంట్ల లో మార్కెట్ కు వెళ్లే కూడలిలో బనగానపల్లె లో స్థానిక కరెంటు ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు అనంతరం విద్యుత్ ఏఈ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బనగానపల్లె సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, కోవెలకుంట్ల లో జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అధికారములో ఉన్నపుడు విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండనిఅప్పటి ప్రతిపక్షంలో ఉన్న నేటి మంత్రి నారా లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చారని, వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టి, ట్రూఅప్, అదనపు ఛార్జీల పేరుతో ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తున్నది. మాకు అధికారమివ్వండి మేము వీటిని రద్దు చేస్తామని నాడు కూటమి నేతలు ప్రజలకు హామీనిచ్చారని అధికారం చేపట్టాక అవే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు ట్రూఅప్ అదనపు కరెంటు ఛార్జీలు పెంచారని, ప్రభుత్వం మారినా ప్రజలపై భారాలు మోపడం ఆగలేదన్నారు. పైగా ఈ స్మార్ట్ మీటర్లు వలన ప్రజలకు ఎటువంటి నష్టంలేదని భారాలు పడవని ఎపిఇపిడిసిఎల్ సిఎండి ద్వారా ప్రకటన చేయింస్తున్నారని వీటివలన ప్రజలకు నష్టం లేకపోతే ప్రతిపక్షంలో ఉండగా ఎందుకు వ్యతిరేకించారని ప్రశ్నించ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్రమంత్రి నారా లోకేష్ కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా స్మార్ట్ మీటర్లు, పెంచిన కరెంటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేసారు.కేవలం బడా పారిశ్రామిక నేత ఆదానికి ప్రయెజనం కలిగించేందుకు ప్రభుత్వం ప్రజలపై భారం మొపెందుకు సిద్ధమైందన్నారు. స్మార్ట్ మీటర్ మీ ఇంటికి పెట్టడానికి మీరు అంగీకరిస్తే పులిబోనులో మీరు తలపెట్టినట్లే నని, స్మార్ట్ మీటర్ మీఇంటికి పెట్టనివ్వకండని, వీటి రద్దుకు జరుగుతున్న ఆందోళనలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి సిపిఐ మండల సమితి సభ్యులు శివాయనగయ్య ఖాదర్ ఔకు సిపిఐ శాఖ నాయకులు నాగంజ నేయులు ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు, కోవెలకుంట్ల సిపిఐ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి టీజీ భారత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కురువ కార్పొరేషన్ చైర్మన్



**ఆదోని ప్రతినిధి, ఆగస్టు 5, పల్లె వెలుగు :** రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కు జన్మదిన సందరరేగా రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మంగళవారం ఉదయం కర్నూల్ లోని మంత్రి ఫార్మ్ హౌస్ లో చైర్మన్ దేవేంద్రప్ప కలిసి శాలువాతో సన్మానం చేసి, మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవేంద్రప్ప మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి టీజీ భరత్ రాజకీయంగా ఎదిగారని గుర్తు చేశారు. అటు ముఖ్యమంత్రి కి ఇటు మంత్రి లోకేష్ కు మంచి సన్నితంగా ఉంటూ రాష్ట్రానికి సేవలందిస్తున్నారని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి : ఏపియుడబ్ల్యూజె

## జర్నలిస్ట్ డిమాండ్స్ డే సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి



**బనగానపల్లె ఆగష్టు 5 పల్లె వెలుగు** బనగానపల్లె మండల ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీడబ్ల్యూజే జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు మదర్, మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి హరికృష? రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జర్నలిస్టుల ' డిమాండ్ డే ' ను పురస్కరించుకొని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై బనగానపల్లె ఎమ్మార్వో నారాయణరెడ్డి కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల కు ఇచ్చే నూతన అక్రిడిటేషన్లు ఇప్పటికే అనేకసార్లు పొడిగిస్తూ వచ్చారు ఇక పొడిగించవద్దని, తక్షణమే కొత్త అక్రిడిటేషన్లు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్ల పొడిగింపును అంగీకరించేది లేదని, కొత్త కార్డులు మంజూరు చేయవలసిందిగా యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిచ్చి ప్రభుత్వమే ఇళ్లను నిర్మించి ఇవ్వాలని, గతంలో జర్నలిస్టులకు ఉన్న బీమా సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

# అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు.








### మార్కెట్ చైర్మన్ స్వగ్రామంలో సంబురంగా జన్మదిన వేడుకలు.

కేసముద్రం, ఆగస్టు 05 పల్లె వెలుగు:: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగ్రామం కలవల గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి ఉత్సాహంగా జరుపుకున్నారు. మంగళవారం కల్వల గ్రామంలో నిర్వహించిన మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి జన్మదిన వేడుకలకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందరరేగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ, మండల అభివ ృద్ధికి నిత్యం పాటుపడుతున్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని రాజకీయ పదవులు పొంది ప్రజాసేవ చేయాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన, పర బేధం లేకుండా అందరిని సమన్వయం చేస్తూ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ ల సహకారంతో ఎన్నో అభివ ృద్ధి నిధులను సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, నాయకులు గంట అశోక్ రెడ్డి, గంట బాలక ృష్ణా?రెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, కొమ్మాల జయిందర్ రెడ్డి, కొంతం శ్రీనివాస్, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, పొడేటి దినేష్, బొడ్డు బిక్షం, మార్గం లింగయ్య, దేవేందర్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, హరీష్, యుగంధర్, చంద్రం, నేతాజీ, సిపిఐ మండల నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, ఒరుగంటి శ్రీను, ఒరుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఇంటి ఇంటికి బిజెపి కార్యక్రమం నిర్వహణ.

కేసముద్రం, ఆగస్ట్ 05 పల్లె వెలుగు:మహాసంపర్క్ అభియాన్ లో భాగంగా మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ లోని 56 వ బూత్ అధ్యక్షుడు సింగంశెట్టి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన ఇంటింటికి బిజెపి%--%ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజయాలను, ఇంటింటికి బిజెపి%--%ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కలిసి వివరించాలన్నారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రాథమిక పారిశుద్యం నుండి అంతరిక్ష పరిశోధన వరకు బహుళ రంగాలలో ముందుకు సాగిందని ధర్మారావు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివ ృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతీ బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇళ్లను సందర్శించి, ప్రధాని మోదీ సందేశం అందించాలన్నారు. మద్దతు తెలిపేందుకు 92400 15366 నంబర్ ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. గత దశాబ్దంలో వ్యవసాయం, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, రైల్వేలు, రోడ్డు మార్గాలు, సాంకేతిక వంటి వివిధ రంగాలలో చేపట్టిన వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు, అర్హులైన జనాభాకు చేరేలా, అట్టడుగు స్థాయి వారి అభివ ృద్ధికి, అందరి సాధికారతకు దోహదపడేలా కార్యకర్తలు నిర్విరామంగా, గడపగడపకూ బిజెపి సందేశాన్ని చేరవేస్తూ బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావాలన్నారు. తెలంగాణ ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పి బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి, బోనగిరి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు కొండపల్లి మహేందర్ రెడ్డి, వలగోని వెంకటేష్, నాగనబోయిన చంద్రశేఖర్, మండల నాయకులు గాంతి వెంకట్ రెడ్డి, దళిత్ మోర్చా నాయకులు పూర?కంటి భాస్కర్, సీనియర్ నాయకులు మల్యాల రాములు, మంగ వెంకన్న, పోలేపల్లి సంపత్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య, బండి వెంకన్న, జంగిటి అనిల్, మండల ప్రభాకర్, బానోత్ సంపత్, జాటోత్ నరేష్, దొంతరబోయిన భరత్, జుజ్జురి వీరభద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



# ఓర్వలేకనే కాళేశ్వరం పై కుట్రలు

### బడే నాగ జ్యోతి
### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి..**




ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు: ) ఆగస్టు 5: కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ హయాంలో నిర్మించారనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు ఓర్వ లేని కుట్రలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి గారు మరియు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆరోపించారు. ఈరోజు ములుగు జిల్లా కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పవర్ ప్రజెంటేషన్ ద్వారా ప్రసారాన్ని వీక్షించడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న కాంగ్రెస్ నాయకులు యొక్క దృష్ప్రచారాలను తిప్పుకొట్టాలని కోరుతూ హైదరాబాదులోని తెలంగాణ భవన్ నుండి మాజీ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు గారు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందరరేగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ఒక గుండెకాయ అనే పేర్కొన్నారు.అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల పేరుతో, కమిటీ నివేదికల పేరిట కెసిఆర్ పై కుట్రలు దిగుతున్నారని ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిందనిఅంటారు.కాళేశ్వరం నీళ్లే గండమల్ల ప్రాజెక్టుకు ఎట్లా పోతున్నాయో సమాధానం చెప్పాలిసిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా మల్లన్న సాగర్ నుండి నీళ్లు మూసీలోకి నీళ్లు పోయడానికి రూ.6000 కోట్లకు టెండర్లు ఎలా ఫైనల్ చెప్పాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు కూడా కాళేశ్వరంలోని అంతర్ భాగమే.కాళేశ్వరం కూలిందని అబద్దపు మాటలు చెప్పి.. గండమల్లకు పోయి కొబ్బరికాయలు కొట్టి, మల్లన్నసాగర్ కు టెండర్లు ఎలా ఖరారు చేస్తారని ఆమె నిలదీశారు. కెసిఆర్ దూరద ృష్టితో చేపట్టిన చర్యల లో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు నీరు అందించిన ఘనత కేసిఆర్ అని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు తరాల కోసమే అని అభివర?ంచారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ద ృత్రప్రచారాలను గ్రామ గ్రామాన తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆయన అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కమిషన్ల పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్, తాటి క ృష్ణ?, వేములపల్లి బిక్షపతి, ములుగు మండల అధ్యక్షుడు స్థానికొమ్ము రమేష్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, తాడువాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి.



### రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.
### విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన . స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ.

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు: ) ఆగస్టు 5 : విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సూచించారు. మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు ప్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసిమధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గ ృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గ ృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. ఈ రోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు.అనంతరం స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి వై టి సి లో భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న నీటి వరదలకు అత్యవసరంగా సహాయక చర్యలు అందించుటకు సిద్ధంగా ఉన్న 25 మంది ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ఉపయోగించు పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జీ, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, డి డి పోచం, మండల ప్రత్యేక అధికారి రాంపతి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# డబ్బా పాలు వద్దు - తల్లిపాలే ముద్దు.

### పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలు.
### తల్లిపాల వారోత్సవాలలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి.



కేసముద్రం, ఆగస్టు 05 పల్లె వెలుగు:0ంతంత: మండలం లోని క్యాంపు తండా గ్రామ పంచాయతీ పరిధి మాత ృ తండా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ టీచర్ తిరునగరి వాణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర? పోషకాలని, ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి వారం రోజులపాటు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తల్లి బిడ్డకు ముర్రుపాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి, శిశువుకు రోగాలు దరిచేరవని, సరైన అవగాహన లేని కారణంగా ముర్రు పాలు బిడ్డకు తాపించకపోవడంతో త్వరగా వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుందని, బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంసక ృతులు, విటమిన్- ఏ సమ ృద్ధిగా ఉంటాయని, పిల్లలకు అస్తమా, మలబద్ధకం రాకుండా ఉంటాయని వివరించారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని, డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు అని, తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడి, రక్తస్రావం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తిరునగరి వాణి, పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్, బాలింతలు, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు పౌష్టికరమైన ఆహారం అందించాలి

### - జిల్లా సంక్షేమ అధికారి తుల రవి

ములుగు, ఆగస్టు 05( పల్లె వెలుగు:: ములుగు జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో బాలసదనం సందర్శించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ బాలసదనం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రక్షణ ఆదరణ కావలసిన బాలలు ఆశ్రయం పొందుతున్నారని వారికి ప్రభుత్వం నుండి అందాల్సినటువంటి అన్ని సౌకర్యాలు అందించాలని అధికారులకు సూచించారు. బాలల యొక్క నెలవారి పరిశీలన పత్రాలను సూచి తప్పకుండా పరిశీలించి తయారు చేయాలన్నారు. బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న బాలికలతో సౌకర్యాలు, భోజన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. బాలికలు పరిశుభ్రంగా ఉండాలని, మంచి వ ృత్తి అని అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఐసిడిఎస్ సిడిపిఒ శిరీష, సూపర్వైజర్ కావ్య %ఁ% డి. సి. పి. ఓ. జె. ఓంకార్, ఐటి కోఆర్డినేటర్ మహేష్, సూపరింటెండెంట్ శ్యామల, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య హెూం సిబ్బందిపాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదల ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమయాత్తం కావాలి.

### రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.

**ములుగు జిల్లా కలెక్టర్, ఐటి డి ఏ పి ఓ తో కలసి ములుగు జిల్లా లో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో స్పెషల్ సీఎస్ సమీక్ష.**

**అధికారులతో కలిసి సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన.....స్పెషల్ సీఎస్.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు: ఆగస్టు 5 : వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏటూర్ నాగారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐ టి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి ఓ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందరరేగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావ ృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ బ ృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.జిలా అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బ ృందాలతో సేవలు వినియోగించుకొనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐ టి డి ఏ కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. అంతకుముందు కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితీ రాజ్ , అగ్నిమాపక , ఆర్ డబ్బు ఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com